

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 17 | సెప్టెంబర్ | 2025 | పేజీలు : 21


# సాయుధ యోధులకు సలాం



- రజాకార్లకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరు
- నిజాం సేవల అకృత్యాల పై తుపాకులు ఎక్కు పెట్టిన యోధులు
- పోరాటవీరుల స్ఫూర్తి చిహ్నంగా స్తూపాలు
- తెలంగాణ ప్రాంత విముక్తే లక్ష్యంగా పోరాటం
- సాయుధ పోరాటానికి నేటికి ఉమ్మడి జిల్లా లో లాల్ సలాం

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్: బాంచెన్ దొర ... కాల్మోక్కుతా అన్న సన్నటి గొంతులే రజాకార్లు, భూస్వాములు, దొరల అరాచకాల పై గర్జించాయి. భూమి, భుక్తి, విముక్తి కోసం సాయుధ పంథాను అనుసరించాయి. యావత్ దేశం స్వాతంత్ర్య స్వేచ్ఛా వాయువులను పీలుస్తుంటే నిజాం ఏలుబడిలో తెలంగాణ ప్రాంతంలో మాత్రం రజాకార్ల దహన కాండ సాగింది. ప్రజలను బానిసలుగా మార్చిన రజాకార్లు హింసించడంతో పాటు మహిళలపై మిగతా 2లో..



# ప్రజాపాలన దినోత్సవానికి రెడీ...

ముస్తాబైన కలెక్టరేట్లు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవాన్ని బుధవారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనుంది. ఈ మేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కలెక్టరేట్ ఆవరణలోని అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. మువ్వన్నెల జెండా ఎగురవేసే వేదికతో పాటు అమర వీరుల స్తూపాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. ఉదయం 10 గంటల కు నిర్వహించనున్న వేడుకలకు హనుమకొండ లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వరంగల్ లో మంత్రి కొండా సురేఖ, ములుగు లో మంత్రి సీతక్క, మహబూబాబాద్ లో ప్రభుత్వ విప్ జె. రామచంద్రునాయక్, జనగామ లో ప్రభుత్వ విప్ బీర్ల వీరయ్య, జయశంకర్ భూపాలపల్లి లో తెలంగాణ మిగతా 2లో..

సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన వరంగల్

## ఎంపీ డాక్టర్ కడియం కావ్య

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధిపై ముఖ్యమంత్రితో చర్చించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య



7 లో

## శ్రీ భద్రకాళి దేవస్థానం హుండీ ఆదాయం రూ. 61 లక్షల 58 వేలు



2 లో

## అభయారణ్యంలో అడవి దున్నల పోట్లాట

ఏజెన్సీ అడవుల్లో అరుదైన సంఘటన



6 లో




# సాయుధ యోధులకు సలాం

మొదటి పేజీ తరువాయి..

అకృత్యాలకు ఒడి గట్టారు. చేతికందిన పంటలను పెత్తందార్లు కొల్లగొట్టారు. ఇలాంటి ఘటనల తో విసుగు చెందిన ఎంతో మంది పోరాట యోధులు తిరుగుబావుటా ఎగురవేశారు. భూమి కోసం ... భుక్తి కోసం... రాచరిక పాలన విముక్తి కోసం పోరుబాట పట్టారు. తమ ప్రాణాలు సైతం లెక్క చేయకుండా తెలంగాణ ప్రాంత విముక్తే లక్ష్యంగా పోరాడారు. రజాకార్ల అణచివేత , నిర్బందాలు , జైలు శిక్ష లకు వెన్ను చూపకుండా ధైర్యంగా ముందుండి వారు సాగించిన సాయుధ పోరాటం చరిత్రకు సజీవసాక్ష్యంగా నిలుస్తోంది. నిజాం ఆగడాలకు వ్యతిరేకంగా పోరాడటంతో పాటు భూస్వాములు,పెట్టుబడి దారుల చేతుల్లో ఉన్నటు వంటి వేలాది ఏకరాల భూములను పేదలకు పంపిణీ చేసిన ఎంతో మంది పోరాటయోధులు తమ పేర్లను చరిత్ర పుటల్లో లిఖించుకున్నారు.



బానిస బంధాల విముక్తి కోసం సాగిన స్వచ్ఛ స్వాతంత్యాల పోరాటంలో 1947 సెప్టెంబర్ 2 న పరకాలలో జరిగిన హింసాత్మక సంఘటనకు 2025 సెప్టెంబర్ 2 నాటికి 78 ఏళ్లు పూర్తి అయినాయి. హైదరాబాద్ సంస్థానాన్ని స్వతంత్ర భారత దేశంలో విలీనం చేయాలని విలోనోద్యం ఉదృతం చేశారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 2 పరకాల తాలుకాలో ని అనేక గ్రామాలకు చెందిన నాలుగు వేల మంది ప్రజలు తివర్ణ పతాకాలతో ఊరేగాంపు జరుపుతుండగా నిజాం మిలిటరీ పోలీసుల మూకుమ్మడి తుపాకి కాల్పుల వర్షం కురిపించడంతో ఊరేగింపులో ఉన్న 15 మంది దేశ భక్తులు , స్వాతంత్ర సమరయోధులు రక్త తర్పణం చేసి అక్కడికక్కడే ప్రాణ త్యాగం చేశారు.

## వాడవాడనా త్రివర్ణ పతాకావిష్కరణలు...

దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినా తెలంగాణలో నిజాం రాజ్యం లో మాత్రం 1948 సెప్టెంబర్ 17 వరకు రాచరిక పాలన సాగింది. భారత దేశంలో విలీనానికి నిజాం వ్యతిరేకించగా దేశ సైన్యం రంగంలోకి దిగింది. మరో వైపు రాజాకార్ల పై సాయుధ పోరుబాటు సాగింది. కమ్యూనిస్టులతో పాటు ప్రజల సంఘాలు, నాయకులు, నాటి ప్రజా వ్యతిరేఖ పాలన పై పోరాటం సాగించారు. ఉమ్మడి జిల్లాలో స్వేచ్ఛ, భూమి, భుక్తి, విముక్తి, కోసం ఉద్యమాలు సాగాయి. తొలినాళ్ల అన్యాయాలపై నిజాం పై తిరుగుబాటు చేశారు. తరువాత ఆ స్ఫూర్తి సాయుధ పోరాటం వరకు కొనసాగింది. 1948 సెప్టెంబర్ 17 సాయంత్రం 7 గంటలకు నిజాం నవాబు లొంగుబాటు ప్రకటన చేశారు. రేడియోలో ఈ వార్త విన్న ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు భారీగా రోడ్ల పైకి చేరుకున్నారు. బానిసత్వం నుంచి విముక్తి లభించింది అంటూ నినాదాలు చేశారు. నాటి పోరాటాల ఫలితమే నేటి తెలంగాణ ప్రజాస్వామ్య పాలన , రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17న ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కలెక్టరేట్ లో బుధవారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు.

## 78 ఏళ్ల రక్త చరిత్ర....

నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూమి కోసం భుక్తి కోసం

## గుట్ట లపై సాయుధ శిక్షణ...

తెలంగాణ సాయుధ పోరాటంలో జనగామది ప్రత్యేక స్థానం . భూ పోరాటం మొదలుకొని బాబు దొర హత్య సాయుధ పోరాట విరమణ వరకు సాగిన ఉద్యమానికి ఈ ప్రాంతం కేంద్ర బిందువు . సాయుధ పోరాటం అనివార్యం కావడంతో 1046 ప్రాంతంలో జనగామ మండలం వెంకిర్యాల – అడవి కేశ్వాపూర్ శివారు గుట్టలొద్దిలో సాయుధ శిక్షణ ఏర్పాటు చేశారు. మొదటి విడత శిక్షణ ఎస్వీకే ప్రసాద్ , చకిల యాదగిరిరావు ఆధ్వర్యంలో జరిగింది. గుట్ట పై నుంచి మూడు కిలో మీటర్ల దూరం వరకు శత్రువు కదలికలను కనిపెట్టేలా నిఘా ఉండేది. ఖిలాషాపూర్ కు చెందిన దళ నాయకుడు గుజ్జల వీరయ్య, దళ సభ్యుడు మండెలగూడెం గుజ్జల నారాయణ, చీడకోడూరు కు చెందిన కొత్తూరు ముకుందారెడ్డి , కొత్త రాం రెడ్డి, కొత్త జనార్ధన్ రెడ్డి, గానుగుపహాడ్ కు చెందిన గానుగుపాటి నారాయణ రెడ్డి , వడ్డ కొండ నుంచి దండెబోయిన నరహరి , గాల్ రెడ్డి, సిద్దెంకి నుండి గురిజాల రాజమల్లారెడ్డి తో పాటు 100 మందికి పైగా తుపాకి గురి పై మొదటి సారిగా శిక్షణ తీసుకున్నారు. వెంకిర్యాల –అడవి కేశ్వాపూర్ గుట్టలు , అటవీ ప్రాంతం కరీంనగర్, నిజామాబాద్ , మెదక్, వరంగల్ జిల్లాకు సెక్యూరిటి జోన్ గా సాయుధ పోరాట దళాలు ప్రకటించుకున్నాయి. అయుధ సామాగ్రి సైతం గుట్టలొద్దిలో భద్రపర్చేవారు.

## లాల్ సలాం....

ఉమ్మడి జిల్లాలో ఒక్కో ప్రాంతం... ఒక్కో బందూకూల్లా బరిగీసింది. నైజాం నవాబ్ నుండి గ్రామాల్లో దొరల అణచివేత విధానానికి వ్యతిరేకంగా జరిగిన సాయుధ రైతాంగ పోరాటానికి యోధులు, నాయకులను అందించిన ప్రాంతంగా ఉమ్మడి వరంగల్ జిల్లా చరిత్రలో నిలిచింది. అనేక మంది విప్లవ యోధులు ఈ పోరాటంలో అసువులు బాసారు. వారి పోరాటాలకు స్ఫూర్తిగా నేడు గ్రామాల్లో ఉన్న అమర వీరుల స్థూపాలు నిలుస్తున్నాయి. మట్టి మనుషులు చేసిన పోరాటంలో నిజాం సర్కార్ నేలమట్టం కాగా నేటికి చరిత్రను స్మరించుకుంటూ ఏటా సెప్టెంబర్ 17న అమరులకు నివాలు అర్పించడం అనవాయితీగా వస్తుంది.





## ప్రజాపాలన దినోత్సవానికి రెడీ...

## ముస్తాబైన కలెక్టరేట్లు

మొదటి పేజీ తరువాయి..

ఎస్టి కో ఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ వేడుకల్లో ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారు. జాతీయ పతాకం ఆవిష్కరించిన అనంతరం పోలీస



## శ్రీ భద్రకాళి దేవస్థానం హుండీ ఆదాయం

# రూ. 61 లక్షల 58 వేలు



హనుమకొండ, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్, వరంగల్ మహా నగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానం హుండి ఆదాయం 61 లక్షల58 వేల 999 రూపాయలు వచ్చినట్లు ఆలయ చైర్మన్ డాక్టర్ బి. శివసు బ్రహ్మణ్యమ్, ఆలయ కార్యనిర్వహణాధికారి , సహాయ కమిషనర్ రామల సునీత తెలిపారు. వచ్చిన ఆదాయాన్ని యూనియన్ బ్యాంక్ కెఎం సి బ్రాంచ్ లో జయ చేసినట్లు పేర్కొన్నారు.హుండీలో వచ్చినట్టి వంటి మిశ్రమ బంగారం , వెండి తిరిగి హుండీలో వేశామన్నారు. హుండీ కార్య క్రమానికి పర్యవేక్షకులుగా కురవి శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం కార్యనిర్వ హణాధికారి సత్యనారాయణ వ్యవహరించినట్లు తెలిపారు.



# మాస్టర్ ప్లాన్ పై ప్రజా అభిప్రాయ సేకరణ చేపట్టాలి



## పీసా గ్రామ సభ తీర్మానం మేరకు అభివృద్ధి పనులు చేయాలి

### సమ్మక్క ప్రధాన పూజారి సిద్ధబోయిన సురేందర్

తాడ్వాయి సెప్టెంబర్ 16మేజర్ న్యూస్ సూర్య: సమ్మక్క సారలమ్మ జాతర మాస్టర్ ప్లాన్ ప్రజా అభిప్రాయం సేకరణ చేయాలి అని సమ్మక్క ప్రధాన పూజారి సిద్ధ బోయిన సురేందర్ అన్నారు. మంగళవారం సమ్మక్క భవన్ లో సమ్మక్క పూజారి సిద్ధబోయిన సురేందర్ రౌండ్ టేబుల్ సమావేశం లో అధ్యక్షన మాట్లాడుతూ 5వ షెడ్యూల్ ప్రాంతంలో పేసా చట్టం అమలులో ఉంది కనుక సమ్మక్క సారలమ్మ మేడారం జాతర అబివృద్ధి పనులు ప్రజా అభిప్రాయం సేకరణ చేసి కార్యక్రమం నిర్వహించాలని అన్నారు.మాస్టర్ ప్లాన్ పై పీసా గ్రామ సభా ఎందుకు చేయడం లేదు అని ప్రశ్నించారు.మేడారం చుట్టు ప్రక్కల గ్రామాల సమస్యలు వాటి పరిష్కారాల గురించి ప్రభుత్వం పరిశీలన చేయాలని సమ్మక్క సారలమ్మ వచ్చే భక్తులుకు రోడ్డు రవాణా సౌకర్యాలు నిర్మించాలి, వాటర్,మరుగు దొడ్లు ,మేడారం జంపన్న వాగు లో ఇసుక రవాణా నిలిపివేయాలి అన్నారు.అలాగే మేడారం లో వస్తువులకు బెల్లం కొబ్బరి,లిక్కర్ అధిక రేటు తగ్గించాలి. జాతర ద్వారా పంట నష్ట పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలి గ్రామలలో పారిశుద్ధ్య పనులు నిరంతరం చేయాలి అన్నారు. రెండో రౌండ్ టేబుల్ సమావేశం ఈనెల 21న నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాక లింగన్న, రామన్న, లచ్చన్న, ఆదివాసీ సేన ములుగు జిల్లా కన్వీనర్ ఆలం శ్రీను, మల్లెల మనోహర్,అల్లెం అశోక్ , 6 గ్రామ పంచాయతీ ల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్

ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 16 (మేజర్ న్యూస్): ప్రజా పాలన దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు. సెప్టెంబర్ 17న కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో జరగనున్న ప్రజా పాలన దినోత్సవ వేడుకల మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17న ఉదయం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. పండుగ వాతావరణంలో ప్రజా పాలన దినోత్సవం ఘనంగా జరుపుకోవాలని,గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిషరించాలని సూచించారు. ప్రజాపాలన దినోత్సవ వేడుకలు-2025 సందర్భంగా జరుగనున్న కార్యక్రమాల వివరాలను కలెక్టర్ వెల్లడించారు. ఉదయం 9.45 నిమిషాలకు కలెక్టర్ కార్యాలయానికి జిల్లా ఎస్పి చేరుకుంటారు. ఉదయం 9.50 నిమిషాలకు కార్యాలయానికి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ చేరుకుంటారు. ఉదయం 9.55 నిమిషాలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క చేరుకుంటారు. ఉదయం 10.00 గంటలకు మంత్రి సీతక్క జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేస్తారు. ఉదయం 10.05 నిమిషాలకు సీతక్క గౌరవ వందనం స్వీకరిస్తారు. ఉదయం10.10 నిమిషాలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క ప్రజా పాలన దినోత్సవం గురించి ప్రసంగిస్తారు. ఈ వేడుకలకు అధికారులు , ప్రజలు, విద్యార్థులు, మీడియా ప్రతినిధులు హాజరుకావాలని తెలిపారు



## పండుగల నిర్వాహణకు పంచాయతీలకు నిధులు కేటాయించాలి

### ఎంపిడిఓ శ్రీరామ్మూర్తి కి పంచాయతీ కార్యదర్శుల వినతిపత్రం



మల్హార్, సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య : బతుకమ్మ మరియు దసరా పండుగల నిర్వహణకు గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరి చేయాలని మండలంలోని పంచాయతీ కార్యదర్శుల గౌరవ అధ్యక్షులు సిహెచ్ మల్లికార్జున్ రెడ్డి, అధ్యక్షులు చెలకల రాజు యాదవ్, ప్రదాన కార్యదర్శి ప్రవీణ్ రాజ్ ల ఆధ్వర్యంలో మండల కేంద్రమైన తాడిచెర్ల లోని మండల పరిషత్ కార్యాలయంలో ఇంచార్జ్ ఎంపిడిఓ శ్రీరామమూర్తి కి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పనిచేస్తున్న ఎంపిడబ్యూ సిబ్బందికి గత రెండు నెలలుగా వేతనాలు అందకపోవడంతో వారు ఆర్థికపరమైన ఇబ్బందులతో పాటు, సానిటేషన్ పనులు కూడా చేయమని చెబుతున్నట్లు పేర్కొన్నారు. ఉన్నతాధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. గ్రామపంచాయతీలో నిధుల కొరత ఉన్నందున తాడిచెర్ల ఏఎమ్మార్ కంపెనీ లిమిటెడ్ వారి సియస్ఆర్ నిధుల నుండి ప్రస్తుత పండుగ అవసరాలకు సంబంధించి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు విద్యుత్తు ఎల్ఈడీ లైట్లు, సమకూర్చాలని ఎంపిడిఓకు లిఖిత వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పంచాయతీ కార్యదర్శుల వైస్ ప్రెసిడెంట్ శివ ప్రసాద్, కార్యదర్శులు రజిత, సతీష్, భాస్కర్ రెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.



## ఏ సమస్య ఉన్న పైరవీలు చేయకుండా

## నిరభ్యంతరంగా సంప్రదించండి

### మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు



హనుమకొండ టౌన్, సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య: ప్రజలు ఏ సమస్యలు ఉన్న పైరవీలు చేయకుండా నిరభ్యంతరంగా తనను సంప్రదించవచ్చని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు తెలిపారు . మంగళవారం హనుమకొండ రాంనగర్ లోని కొండా దంపతుల నివాసంలో ప్రజల నుంచి వినతులను విజ్ఞప్తులను మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి స్వీకరించారు. ప్రజల సమస్యలను సావధానంగా వింటూ అప్పటికప్పుడే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు గారు మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కారం చూపడం ప్రజా పాలనకు నిదర్శనం అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కొండా సురేఖ నాయకత్వంలో వరంగల్ నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిచే విధంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి కొండా సురేఖ నాయకత్వంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం చేయడమే నా లక్ష్యం అని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి తెలిపారు. రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి లో తీసుకెళ్తున్నారని గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ఏ ఒక్కరికి కూడా న్యాయం చేయలేదని కానీ ప్రజా ప్రభుత్వం వచ్చినాక ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు తెలిపారు.

## షూటింగ్ బాల్ లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులు







స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్16,మేజర్ న్యూస్ (సూర్య): స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీవాణి గురుకుల పాఠశాలలో ఆదివారం జరిగిన జిల్లా స్థాయి షూటింగ్ బాల్ క్రీడలో మంచి ప్రతిభ కనబరచిన స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని హోలీ క్రాస్ స్కూలులో చదువుతున్న చాగల్లు గ్రామానికి చెందిన యాట ఆనంద్ అనే విద్యార్థి అలాగే చిల్పూర్ మండలం రాజవ రం గ్రామ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సన్నీ, సింధు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. వీరు ఈనెల 22,23,24 తేదీలలో మహబూబా బాద్ జిల్లా నెల్లికుదురు మండల కేంద్రంలో జరిగే రాష్ట్ర స్థాయిషూటింగ్ బాల్ క్రీడల్లో పాల్గొంటారని షూటింగ్ బాల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నెపు కుమార్ మంగళవారం తెలిపారు.ఈ సందర్భంగా ఎంపికైన క్రీడాకారులకు ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, షూటింగ్ బాల్ కమిటీ బాధ్యులు అభినందించారు.

# విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగ్గా ఉండాలి



- విద్యార్థుల్లో అభ్యసన స్థాయిలు మెరుగ్గా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి
- విద్యార్థుల ప్రవర్తన తీరు ఎలా ఉందని ఆరా తీసిన కలెక్టర్
- మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి
- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్
- కమలాపూర్ మండలం గూడూరు లోని పీఎంశ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్







కమలాపూర్ సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య : విద్యార్థుల అభ్యసన స్థాయి తక్కువగా ఉందని, అభ్యసన స్థాయిని పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం గూడూరు లోని పీఎంశ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాలలోని ఏడు,ఎనిమిది,పదవ తరగతులను సందర్శించి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి అభ్యసన సామర్థ్యాన్ని పరీక్షించారు. పదవ తరగతి విద్యార్థులను గణిత సబ్జెక్టు కు సంబంధించిన పలు అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రి మిడ్లైన్ టెస్ట్ పరిశీలించారు. విద్యార్థుల ప్రవర్తన రీతి ఎలా ఉంటుందని కలెక్టర్ ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. డ్రగ్స్ సంబంధిత సమస్యలు ఏవైనా ఉన్నాయా అని ఆరా తీశారు. పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహిస్తున్నారని ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని సబ్జెక్టుల్లో మెరుగ్గా ఉండేలా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగ్గా ఉండాలన్నారు. విద్యార్థుల హాజరు శాతం పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి,ఎంఈఓ శ్రీధర్, పాఠశాల ప్రిన్సిపల్ అనితా కుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇండోర్ లో కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ ను సందర్శించిన మేయర్ ,కార్పొరేటర్లు, అధికారులు



## గ్యాస్ తయారీ అనంతర వ్యర్థాలతో కంపోస్ట్ తయారీ



వరంగల్ టౌన్, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్ సూర్య: స్టడీ టూర్ లో భాగం గా ఇండోర్ లో పర్యటిస్తున్న మేయర్ కార్పొరేటర్లు అధికారుల బృందం మంగళవారం ఇండోర్ లో సుమారు 15 ఎకరాల్లో నిర్మించిన కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ యూనిట్ ను నగర మేయర్ , గుండు సుధారాణి, కార్పొరేటర్ లు, అధికారులు క్షేత్ర స్థాయిలో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భం గా ప్లాంట్ ను పర్యవేక్షిస్తున్న అక్కడి అధికారులు ప్లాంట్ నిర్వహణ తీరును తెలియజేస్తూ కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ (సి బి పి) యందు 550 టన్నుల తడి చెత్తను పిపిపి మోడ్ ద్వారా కంప్రెస్డ్ బయో గ్యాస్ (సిబిజి) గా మార్చడం జరుగుతుందని, దాదాపు ప్రతిరోజు 17 వేల కిలోల బయో గ్యాస్ ఉత్పత్తి అవుతుందని, 15 ఎకరాల్లో ప్లాంటును ఏర్పాటు చేసి సేకరించిన తడి చెత్త ను వివిధ రకాల పద్ధతుల ద్వారా బయోగ్యాస్ గా మార్చి ఉత్పతి చేసిన గ్యాస్ ను వారి యొక్క రవాణా వాహనాలకు, పరిశ్రమలకు, గృహాల వినియోగానికి పంపించడం జరుగుతుందని తెలిపారు. బయోగ్యాస్ అనంతరం మిగిలిపోయిన చెత్త (సాలిడ్ వేస్ట్) ను కంపోస్ట్ గా మార్చి అట్టి ఎరువును కూడా విక్రయించడం జరుగుతుందని ప్లాంట్ అధికారులు వివరించారు. కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ రీజ్వానా మసూద్ షమీమ్ ,వివిధ డివిజన్ లకు చెందిన కార్పొరేటర్ లు, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, సి హెచ్ ఓ రమేష్, ఇంచార్జి ఎస్ ఈ, సిటీ ప్లానర్ లు మహేందర్, రవీందర్ రాడేకర్ ,డి ఎఫ్ ఓ శంకర్ లింగం తదితరులు పాల్గొన్నారు.



# పత్తి సేకరణకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో పత్తి సేకరణకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. మంగళవారం కలెక్టరేట్లో పత్తి కొనుగోలుపై సంబంధిత అధికారులు, ట్రేడర్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పత్తికి క్వింటాల్ కు కనీస మద్దతు ధర రూ.8,110గా నిర్ణయించినట్లు తెలిపారు.ఈ ఖరీఫ్ జిల్లాలో లక్షా 81 వేల 547 ఎకరాల్లో పత్తి సాగైందని,11,85,470 క్వింటాళ్ల దిగుబడి అంచనా వేశామని తెలిపారు.జిల్లాలోని 4 ఏ ఎం సి లలోని 27 జిన్నింగ్ మిల్లుల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదికల్లో పత్తి కొనుగోలుపై రైతులకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. పత్తి కొనుగోళ్లకు రైతుల ఆధార్ ప్రమాణికమని, రైతులందరు తమ బ్యాంకుఖాతాలను ఆధార్తో అనుసంధానం, కపాస్ కిసాన్ ఆప్ లో నమోదు చేసుకునే విధంగా వ్యవసాయశాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, జిల్లా వ్యవసాయాధికారి అనురాధ, జిల్లా తూనికలు కొలతల అధికారి మనోహర్, సీసీఏ, విద్యుత్, రవాణ, పోలీస్ అధికారులు, ట్రేడర్లు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు సులభరీతిలో బోధించడానికి కృత్యమేళా దోహదం

**విద్యార్థులకు సృజనాత్మకంగా బోధించాలి**

**జిల్లా కలెక్టర్ - డా.సత్య శారద**

**ఉత్తమ ఎగ్జిబిట్లను రూపొందించిన ఉపాధ్యాయులను సత్కరించిన**

**డీఈఓ రంగయ్య నాయుడు,ఏఎంఓ సుజన్ తేజ**



వరంగల్ సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య): ఉపాధ్యాయులు సృజనాత్మకత రీతిలో విద్యార్థులకు బోధన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ డా.సత్య శారద అన్నారు.మంగళవారం శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి కృత్యమేళాను నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సందర్శించి 13 మండల స్థాయిలో ఎంపిక కాబడి జిల్లా స్థాయికి వచ్చిన130 టిఎల్ఎం లను పరిశీలించారు.ఒక్కొక్క టి ఎల్ ఎం పాఠశాల స్థాయిలో ఏ విధంగా విద్యార్థులకు అమలు పరుస్తారో వాటి ద్వారా పిల్లల సామర్థ్యాలను ఏ విధంగా అభివృద్ధి పరుస్తారో ఉపాధ్యాయులతో చర్చించి సంతృప్తి వ్యక్తం చేశారు.అదేవిధంగా ఈ కృత్యాలను పాఠశాల స్థాయిలో అమలుపరిచి ప్రతి విద్యార్థి చదవడం, రాయడంలో ముందంజలో ఉండేటట్టు కృషి చేయాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు,అకాడమిక్ మోనిటరింగ్ అధికారి యు.సుజన్ తేజ సంయుక్తంగా మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో అభ్యసన బోధనలో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ఉపయోగించి విద్యార్థులలో సబ్జెక్టు కు సంబంధించిన సామర్థ్యాలను అలాగే అభ్యసన ఫలితాలు రాబట్టే విధంగా ఉపాధ్యాయులు బోధించాలని అన్నారు.పాఠశాలలో ప్రదర్శించిన కృత్యాల ద్వారా పిల్లలలో సామర్థ్యాలను సాధించడానికి సులువుగా ఉపయోగపడతాయని కావున వీటిని తరగతి బోధనలో ఉపయోగించుకోవాలని సూచించారు. జిల్లాస్థాయి కృత్యమేళాలో 130 అంశాలు ప్రదర్శించగా అందులో నుండి ఎనిమిదింటిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేసినట్లు తెలిపారు.అందులో భాగ్యలక్ష్మి జిపిఎస్ కరీమాబాద్,ఎం స్వాతి ఎంపీపీ ఎస్ రాయపర్తి,డి ఉమా కుమారి జిపిఎస్ కరిమాబాద్,ఎస్ భావన యుపిఎస్ పల్లార్ గూడ,సిహెచ్ రామకృష్ణ పిఎస్ స్వామి రావు పల్లి,ఎన్ రత్న సింధు యుపిఎస్ బాపూ నగర్,ఏ మౌనిక పిఎస్ మైలారం,సయ్యద్ అష్రఫ్ హుస్సేన్ లకు డిఈఓ,ఏఎమ్ఓ సర్టిఫికెట్ తో పాటు మెమెంటో అందించి సత్కరించి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి వరంగల్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎల్ఎం కన్వీనర్ కొర్ర సారయ్య,డిసీబీ కార్యదర్శి గారే కృష్ణమూర్తి, ఖిలా వరంగల్ ఎంఈఓ ప్రసాద్,స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారదాబాయి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పాపమ్మ, జ్యోతి, లక్ష్మయ్య, రామకృష్ణారెడ్డి, వెంకటేశ్వరరావు మరియు స్టేట్ రిసోర్స్ గ్రూప్ సభ్యులు చక్రవర్తుల శ్రీనివాస్, బండారు రమేష్, కృష్ణారెడ్డి, ఏవిఆర్ చార్యులు,డాక్టర్ బొమ్మెర కుమారస్వామి,తాబేటి శ్రీధర్ గౌడ్ పాల్గొన్నారు.





# బతుకమ్మ,దసరా పండుగలకు భారీ ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్: బతుకమ్మ దసరా పండుగలకు భారీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.మంగళవారం ఐడిఓసి కార్యాలయం నుండి ఈ నెల 21వ తేది నుండి అక్టోబర్ 2వ తేది వరకు జరుగనున్న బతుకమ్మ, దసరా సంబురాలపైరెవెన్యూ, పోలీస్,పంచాయతి రాజ్, విద్యుత్తు, ఇరిగేషన్, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్,తహసీల్దార్లు,ఎంపీడీఓలు, ఎంపిఓలు, జిల్లా అధికారులతో ఐడిఓసి కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణలో బతుకమ్మ, దసరా చాలా పెద్ద పండుగలని తెలిపారు.పూలను బతుకమ్మలుగా పేర్చి ఆట, పాటలతో ఘనంగా జరుపుతారని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు



జరుగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మహిళలు బతుకమ్మలు ఆడిన తరువాత చెరువుల్లో నిమజ్జనం చేస్తారని, ఆయా ప్రాంతాలను గుర్తించి రక్షణ ఏర్పాట్లు చేయాలని సూచించారు. బతుకమ్మ ఘాట్ల వద్ద విద్యుత్ సౌకర్యం, బారికేడ్లు, పోలీస్ బందోబస్తు, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని తెలిపారు. ఏర్పాట్లుపై ఆయా శాఖల అధికారులు ముందుగానే బతుకమ్మ ఘాట్లు పరిశీలించి నివేదిక ఇవ్వాలని సూచించారు. నిమజ్జనం చేసేందుకు లోతుగా వెళ్లకుండా రక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. 20 వ తేది వరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.పండుగలు ప్రజల ఆచార సంప్రదాయాలకు ప్రతిబింబమని ఎలాంటి ఇబ్బందులు రాకుండా పటిష్ట మైన ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా పరి శుభ్రత, తాగునీటి సరఫరా, విద్యుత్, రవాణా, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై అధికారులు కట్టుదిట్టమైన ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు.మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, పోలీస్ అధికారులు స్థానిక స్థాయిలో పర్యవేక్షణ చేసి, సమస్యలు తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అదనపు ఎస్పీ నరేష్ కుమార్, విద్యుత్తు ఎస్ ఈ మల్హార్ నాయక్, ఇరిగేషన్ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడివోలు, ఎంపీవోలు, సబ్ ఇన్స్పెక్టర్స్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక పెద్దల పండుగ

ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 16 (మేజర్ న్యూస్) ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దల పండుగ అద్దం పడుతుంది. ప్రతి సంవత్సరం ఉత్తర కార్తి మొదటి బుధవారం జిల్లాలో గల ఆదివాసీలందరూ పెద్దల పండుగను ఆడంబరముగా నిర్వహించే కార్యక్రమంలో భాగంగా మంగళవారం అంకన్న గూడెం గ్రామంలో గల కులదైవమైన బాల కుమారస్వామి ఆలయాన్ని పూజారులు (వడ్డెలు), గ్రామస్తులు గత శతాబ్దాలుగా పెద్దల పండుగ అనేది ఆదివాసి సంస్కృతిలో భాగంగా పండిన పంటలను బుధవారం తమ కులదైవతులకు నైవేద్యం ఇచ్చిన తర్వాతనే ఆదివాసీలందరూ స్వీకరిస్తారు. బుధవారం ఆదివాసిగూడలో గల ఆదివాసులందరూ తమ ఇండ్లను శుభ్రపరుచుకుని దళపతి ఇంటికి వెళ్లి అక్కడి నుండి వివిధ పూజల అనంతరం పాన్పును తీసుకుని దేవుని గుడికి చేరుకుంటారు. అక్కడ ఆదివాసుల సంప్రదాయం ప్రకారం దేవుడికి నైవేద్యం ఇచ్చి పండిన పంటలను మరి ముఖ్యంగా మొక్కజొన్న, దోసకాయ, తదితర వాటితో దోరణాలు కట్టి తర్వాత ఆరగించడం మొదలుపెడతారు. అక్కడే సామూహికంగా భోజనం తయారు చేసుకుని ఆరగించుతారు. సామూహిక భోజనాలు ఆదివాసి సంస్కృతికి అద్దం పడతాయి.







## అభయారణ్యంలో అడవి దున్నల పోట్లాట

### ఏజెన్సీ అడవుల్లో అరుదైన సంఘటన



తాడ్వాయి సెప్టెంబర్ 16మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని దట్టమైన అభయారణ్యంలో రెండు అడవి దున్నలు రంకలేసుకుంటూ పోట్లాటకు దిగిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. పస్రా నుంచి ఏటురునారం వైపు ఉన్న అభయారణ్యంలో అడవి దున్నలు రంకలేసుకుంటూ పోట్లాటకు దిగడం ప్రజలను ఆశ్చర్య పరుస్తుంది. అడవుల్లో సమృద్ధిగా వర్షాలు,తినడానికి గడ్డి విపరీతంగా పెరగడంతో పచ్చని అడవులు కలకలలాడుతుండడంతో విశాలంగా అభయారణ్యంలో అటవీ జంతువులు సైతం ఉల్లాసంగా రాంకలేస్తూ పోట్లాటకు దిగడం వీడియో అందరినీ అబ్బురపరుస్తూ సోషల్ మీడియాలో వైరల్ అయింది.

## రైతు సమస్యలు తీర్చాలని రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన



### రైతులకు సకాలంలో యూరియా అందించాలి

### రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి

గోవిందరావుపేట, సెప్టెంబర్ 16 (మేజర్ న్యూస్ సూర్య): రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండలం కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి తుమ్మల వెంకటరెడ్డి తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ రైతులకు సకాలంలో యూరియా అందించాలని, లక్నవరం చెరువు కింద పదిహేను వేల ఎకరాల వరి ఉంటే మొత్తం యూరియా సెప్టెంబర్ నెలలోనే ఎక్కువ అవసరం ఉంటుందని ఆ తర్వాత అవసరాలు తక్కువ ఉంటాయని తెలిపారు. కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు రైతుల పరిస్థితి అర్థం చేసుకొని వరి పండించే ఏరియాకి ఎక్కువ ఏరియా వచ్చే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వము రైతులకు సకాలంలో యూరియా అందించకుండా తెలంగాణ ప్రభుత్వం పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని పేర్కొన్నారు. వచ్చిన యూరియా కూడా సక్రమంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. గత ఏప్రిల్ 7న మండలంలో కురిసిన వడగండ్ల వానకు వేలాది ఎకరాల పంట నష్టం జరిగిందని రైతులు తీవ్రంగా నష్టపోయారని రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన



రైతులకు నష్టపరిహారము ములుగు జిల్లాకు ఐదు కోట్ల 72 లక్షల కేటాయించి రైతుల ఖాతాలో జమ చేయకుండా ఈ డబ్బులు పక్కదారి పట్టించిందని ఆరోపించారు. రైతులకు సకాలంలో నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. యాసింగిలో సన్నధానానికి బోనస్ ఇవ్వలేదని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల భవిష్యత్తులో రైతుల సమీకరించి నిరాహార దీక్షలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు గుండు రామస్వామి, కాప కోటేశ్వరరావు, క్యాతం సూర్యనారాయణ, కొట్టేమ్ కృష్ణారావు, రెడ్డి పురుషోత్తం రెడ్డి ,సామ శ్రీనివాస్ రెడ్డి, ఏనుగు యాదిరెడ్డి, గుండు లెనిన్, పిఎసిఎస్ డైరెక్టర్ కన్నోజు సదానందం, మోట్టం సాంబయ్య, వంక నగేష్, ఓకే ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

### వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధిపై ముఖ్యమంత్రితో చర్చించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య



హనుమకొండ సూర్యప్రతినిధి, సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య హైదరాబాద్ లో మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాజీపేట రైల్వే స్టేషన్ ఎదుట నూతన మల్టీ మోడల్ ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం నిర్మాణానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. బస్టాండ్ నిర్మాణం ద్వారా ప్రయాణీకులకు విశేష ప్రయోజనం చేకూరుతుందని అభిప్రాయపడ్డారు. భూపాలపల్లిలో రైల్వే స్టేషన్ ఏర్పాటు, భూపాలపల్లిని హసన్పర్తి రోడ్ లేదా భూపాలపల్లి జిల్లాకు దగ్గరగా ఉన్న ఉప్పల్, కమలాపూర్ రైల్వే స్టేషన్లకు అనుసంధానించే కొత్త రైల్వే లైన్ నిర్మాణంతో ప్రజా ప్రయోజనంతో పాటు ప్రాంతీయ అభివృద్ధి జరుగుతుందన్నారు. ఇప్పటికే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని మరో సారి రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకు రావాలని సీఎంని కోరారు. అలాగే నష్కల్ నుండి హసన్పర్తి మరియు చింతల్పల్లి నుండి నష్కల్ వరకు రెండు కొత్త రైల్వే బైపాస్ లైన్లను ప్రతిపాదించారని, ప్రతిపాదిత అలైన్మెంట్లు వరంగల్ మాస్టర్ ప్లాన్ 2041కి విరుద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వం గానీ కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ గానీ స్థానిక ప్రతినిధులను సంప్రదించకుండానే తయారు చేయబడ్డాయని ఎంపీ పేర్కొన్నారు. ప్రస్తుత ప్రతిపాదనలను పునఃపరిశీలించడం ద్వారా ఓ ఆర్ ఆర్ ను ఆనుకుని రైల్వే మౌలిక సదుపాయాలను ప్లాన్ చేయాలని, అప్పుడు రైతుల సమస్య తీరుతుందని, ట్రాఫిక్ సమస్య ఉండదని, వరంగల్ నగర ప్రణాళికతో పాటు అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ అంశంపై కూడా గతంలో కేంద్ర రైల్వే మంత్రిని కలసి వినతి పత్రం సమర్పించినట్లు వెల్లడించారు. రైల్వే అలైన్మెంట్ మార్పు విషయం వెంటనే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎంపీ సీఎంకి విజ్ఞప్తి చేసారు.వరంగల్ పార్లమెంటరీ నియోజకవర్గంలోని ఎంతో గొప్ప చారిత్రాత్మక దేవాలయాలైన శ్రీ భద్రకాళి ఆలయం, వేయి స్తంభాల ఆలయం తో పాటు చిల్పూర్ శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయం యొక్క సమగ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ పథకం సహకరించాలని, కేంద్ర ప్రభుత్వంతో వీలైనంత త్వరగా ఆలయాల అభివృద్ధిపై చర్చించి, అవసరమైన నిధులను త్వరగా మంజూరు చేసే విధంగా చూడాలని కోరారు. వరంగల్ జిల్లా పరిధిలో ఉన్న చారిత్రాత్మకమైన దేవాలయాలను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని, అలాగే జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కోటగుల్లు (ఘణపూర్ దేవాలయాన్ని), నాపాక, రెడ్డి గుడి దేవాలయాల పునరుద్ధరణను వేగవంతం చేయాలని సీఎం ని కోరారు. ఈ మేరకు సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్రానికి వినతిపత్రం అందజేస్తామని తెలిపారు .

# ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎల్ఐసిని నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం

### ఇన్స్ రెన్స్ రంగంలో ఎల్ఐసి 100 శాతము ఎఫ్ డిఐని చేస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటన ను తీవ్రంగా ఖండిస్తున్నాం

### రాష్ట్ర కోశాధికారి రామ్ నర్సయ్య

### భారతీయ జీవిత బీమా ఏజెంట్ ఆర్గనైజేషన్ ఇండియా నూతన కమిటీ ఎన్నిక



నల్లబెల్లి, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్: బీమా సంస్థ పై కేంద్ర ప్రభుత్వం అనుసరించు విద్యానము, ప్రైవేట్ కంపెనీలకు దారదత్వం చేస్తు విదేశీ పెట్టుబడులకు అనుమతిస్తూ ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎల్ ఐసి నడ్డి విరుస్తుందని భారతీయ జీవిత బీమా ఏజెంట్ ఆర్గనైజేషన్ ఇండియా రాష్ట్ర కోశాధికారి కొత్తపల్లి రామ్ నర్సయ్య అన్నారు. మంగళవారం నర్సంపేట బ్రాంచ్ ఏజెంట్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూ వచ్చే శీతాకాల సమావేశంలో ఇన్సూరెన్స్ రంగంలో ఎల్ ఐసి ని 100 శాతము ఎఫ్ డి ఐని చేస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి బహిరంగంగా ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండి స్తున్నట్లు తెలిపారు. ఎల్ ఐసిలో క్లా బ్యాగ్ విధానాన్ని అమలు కోసం కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తున్నదని భవిష్యత్తులో క్లా బాగ్ అమలు జరుగుతే ఎల్ ఐసి లో ఏజెంట్ వ్యవస్థ కుప్పకూలిపోతుందని వివరించారు. సమావేశంలో వరంగల్ డివిజన్ అధ్యక్షులు కమటం స్వామి మాట్లాడుతూ వరంగల్ డివిజన్ పరిధిలోఉన్న ఏజెంట్ సమస్యల కోసం ఎల్ ఐసి ఏఓఐ ముందుండి పని చేస్తుందని తెలిపారు. ఏజెంట్లకు ఏ సమస్య వచ్చిన డివిజన్ కమిటీ దృష్టికి తీసుకు రావాల్సిందిగా కోరారు. డివిజన్ ప్రధాన కార్యదర్శి పడిదం కట్టస్వామి, నర్సంపేట బ్రాంచ్ కమిటీ అధ్యక్షులు పా నుగోటి సుధాకర్ రావు, ప్రధాన కార్యదర్శి ఎండి శుబానుద్దీన్ , కోశాధికారి కందికొండ రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ మర్థ గణేష్ , రాష్ట్ర కమిటీ సభ్యులు మెద్దు రమేష్, వైనాల శంకరయ్య , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ విద్యార్థులకు అన్యాయం జరగకుండా చూడండి

### ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్



హనుమకొండ, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణకు చెందిన విద్యార్థులు ఇంటర్మీడియట్ ఇతర రాష్ట్రాల్లో చదివిన వారిని సైతం నీట్ కౌన్సిలింగ్ లో స్థానికులుగా పరిగణించాలని కోరుతూ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ తో కలిసి సి.ఎస్ రామకృష్ణ రావు ను దాస్యం వినయ్ భాస్కర్ కలిశారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ గారు మాట్లాడుతూ తెలంగాణ కు చెందిన కేంద్ర ప్రభుత్వ, బ్యాంకింగ్ రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల పిల్లలు ఇతర రాష్ట్రాల్లో ఇంటర్మీడియట్ చదవగా వారిని సైతం స్థానికులుగా గుర్తించాలని వినతి పత్రం అందజేశారు. మెడికల్ ఎంబీబీఎస్ సీట్ల కేటాయింపులో నాలుగేళ్ల నిబంధనలో భాగంగా ఇంటర్మీడియట్ తెలంగాణలో చదివిన వారికే స్థానికత అంశాన్ని సవరించాలని కోరారు. ఉద్యోగులు వారి సర్వీస్ రీత్యా ఇతర రాష్ట్రాల్లో పనిచేస్తున్న నేపథ్యంలో వారి పిల్లల్ని సైతం వివిధ రాష్ట్రాల్లో చదివిస్తారని అన్నారు.నీట్ ఎంబీబీఎస్ సీట్ల కేటాయింపు విషయంలో నాలుగేళ్ల స్థానిక అంశాన్ని ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లల విషయంలో నిబంధనలను సడలించాలని కోరారు. అభ్యర్థన పై సీఎస్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. తెలంగాణ ప్రజలకు, విద్యార్థులకు ఏ ఆపద వచ్చిన, అన్యాయం ఏది జరిగినా బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్, కేటీఆర్ అండగా ఉంటారని తెలిపారు.

## స్నేహితుడి కుటుంబానికి 50 వేల ఆర్థిక సహాయం



మంగపేట, సెప్టెంబర్ 16, సూర్య (మేజర్ న్యూస్):ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మండలంలోని రమణక్కపేట గ్రామానికి చెందిన వీర్ల రామ చందర్ రావు కుటుంబానికి 1987-88 పదవ తరగతి స్నేహితులు 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. తమతో పాటు కలిసి చదువుకున్న స్నేహితుడు మృతి చెందడంతో విషయం తెలుసుకుని మంగళవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేసి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మృతుడి పదవ తరగతి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు యూరియా అందేలా చూడాలి



**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

**కేజీబీవీ బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ**

**పంపిణీ కేంద్రంలో రైతులకు నీడ మంచినీటి వసతులు కల్పించాలి**

**అమ్మకాల రిజిస్టర్ నమోదు చేయాలి**

మరిపెడ,సెప్టెంబర్ 16,మేజర్ న్యూస్(సూర్య): పిఏసిఎస్ కేంద్రాలలో వచ్చే ప్రతి రైతుకి యూరియా అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. మంగళవారం మరిపెడ మండల కేంద్రంలోని పిఎసిఎస్ సొసైటీ కేంద్రాన్ని సందర్శించి సరఫరా చేస్తున్న ప్రక్రియను పారదర్శకంగా ప్రతి ఒక్క రైతుకు అందే విధంగా ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. వచ్చిన ప్రతి రైతుకు నీడ మంచినీటి వసతులు కల్పించి వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా పంపిణీ చేయాలని అన్నారు. ఈ అమ్మకాల రిజిస్టర్ ఎప్పటికప్పుడు నమోదు చేయాలని యూరియా పంపిణీలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మరిపెడ



మండలంలోని గిరిపురం లో ఉన్న కేజీబీవీ బాలిక వసతి గృహాన్ని ఆకస్మింగా తనిఖీ చేసే హాస్టల్లోని డైనింగ్ హాల్ స్టోర్ పరిసరాలను పరిశీలించారు. పిల్లలకు షెడ్యూల్ ప్రకారం బ్రేక్ ఫాస్ట్,లంచ్,డిన్నర్ వైద్య పరీక్షలు,ప్రతి సబ్జెక్టు పై అవగాహన డిజిటల్ తరగతులు క్రీడా సాంస్కృతిగా విభాగాలలో శిక్షణలో అందించాలని సూచించారు.వారి వెంట మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్,ఏడీఏ విజయ్ చంద్ర,ఏవో వీరా సింగ్,తాసిల్దార్ కృష్ణవేణి, తదితరులు ఉన్నారు.





# ప్రజా పాలన వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్ సూర్య:ఈనెల 16న నిర్వహించనున్న ప్రజాపాలన వేడుకలకు పక్కడ్బంది ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం అజాం జాహి గ్రౌండ్స్ లో కొత్త కలెక్టరేట్ (ఐడిఓసి) ప్రక్క నిర్వహించనున్న వేడుకల ఏర్పాట్లను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. వేడుకకు ముఖ్య అతిథిగా రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ విచ్చేసి ఈ నెల 17న ఉదయం 10 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని అన్నారు. ఈ సందర్భంగా వేదిక, సీటింగ్ ఏర్పాట్లు, షామియానా, బారీకేడింగ్, తదితర ఏర్పాట్ల పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ రాజేందర్ రెడ్డి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, ఎన్పిసిసిఎల్ ఎస్ ఈ గోపాల్ రెడ్డి, డిబిసిడిఓ పుష్పలత, తహసీల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో పోషణ అవగాహన ర్యాలీ నిర్వహించాలి

**జిల్లాలో నెల రోజులపాటు రాష్ట్రీయ పోషణ అభియాన్**

**జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్**



ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 16 (మేజర్ న్యూస్): జిల్లాలోని అన్ని గ్రామాలలో ఈనెల 17 నుండి అక్టోబర్ 16 వరకు పోషణ వారోత్సవాలు, ర్యాలీ లు నిర్వహించాలని, నెల రోజులపాటు రాష్ట్రీయ పోషణ్ కార్యక్రమంలో పై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టర్ చాంబర్లో సిడిపివోలు, పోషన్ అభియాన్ సిబ్బంది, మెడికల్ అండ్ హెల్త్, పంచాయతీరాజ్, విద్యాశాఖ అధికారులతో కలిసి పోషణ అభియాన్ కన్వర్జెషన్ సమావేశం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాలపై రివ్యూ చేస్తూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో నెలవారి కార్యక్రమాలు నిర్వహించుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి గ్రామంలో పోషణ అవగాహన ర్యాలీలు, పోషణ వాణిజ్య ప్రదర్శన నిర్వహించాలని, అంగన్వాడి కేంద్రాల్లో ఆరోగ్య పరీక్షలు, బిఎంఐ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. గర్భిణులకు, చిన్నారులకు ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలు పంపిణీ చేయాలని, స్థానిక విద్యార్థులు మహిళా సంఘాల సభ్యులతో ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించాలన్నారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి పోషకాహారానికి సంబంధించిన సలహాలు ఇవ్వాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గోపాలరావు, జిల్లా సంక్షేమ అధికారి, ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపివోలు, అంగన్వాడి సూపర్వైజర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## విల్సన్ అగ్రి సైన్స్ ఆధ్వర్యంలో

# రైతు అవగాహనా సదస్సు



కన్నాయిగూడెం, సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య : సేంద్రియ విధానాలతో అధిక దిగుబడులు వస్తాయని కన్నాయిగూడెం మండల వ్యవసాయశాఖ అధికారి ముంజ మహేష్ అన్నారు.. మంగళవారం రోజున ముప్పనపల్లి హారిక ఫర్టిలైజర్ మరియు విల్సన్ అగ్రి సైన్స్ ఆధ్వర్యంలో సేంద్రియ వ్యవసాయ పద్ధతుల గురించి మండలంలోని రైతులకి కన్నాయిగూడెం రైతు వేదికలో అవగాహనా సదస్సు నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఓ ముంజ మహేష్ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయ పద్ధతులను రైతులకు ప్రాజెక్టర్ సహాయంతో వివరించారు. మిర్చి పంటలో అధికంగా నష్టం కలిగించే తామర పురుగు, తెగుళ్లు, పేను బంక, తెల్ల దోమ వంటి రోగాలు వచ్చినప్పుడు రైతులు చేయవల్సిన మందుల పిచికారీ గురించి క్షుణ్ణంగా వివరించారు. అనంతరం విల్సన్ అగ్రి సైన్స్ ప్రతినిధులు మాట్లాడుతూ అధిక మోతాదులో రసాయనాలు వాడకుండా ఉంటే దిగుబడితో పాటు రైతులకు నాణ్యమైన ధర వస్తుందని అన్నారు. ఇతర దేశాలు అయినటువంటి చైనా, ఆస్ట్రేలియా, అమెరికా, జపాన్ వంటి దేశాల్లో పురుగు మందులు వాడకుండా సేంద్రియ వ్యవసాయ ద్వారా పండించిన పంటలను ఎక్కువగా ఎగుమతి చేసుకుంటున్నట్లు రైతులకి వివరించారు.అందుకే రైతులు సేంద్రియ వ్యవసాయ పద్ధతులను పాటించి అధిక దిగుబడితో పాటు అధిక లాభాలను పొందాలని రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ చిట్టెం శ్రీనివాస్,మేనేజింగ్ డైరెక్టర్ పల్నాటి వంశీ కృష్ణ, హారిక ఫర్టిలైజర్ యజమాని అబ్బు సతీష్,శ్రీ సాయి సీడ్స్ యజమాని పల్లా శ్రీను మరియు వివిధ గ్రామాల నుంచి 150మంది రైతులు పాల్గొన్నారు.



# మహిళ కళాశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు




వరంగల్ లీగల్ సెప్టెంబర్ 16: మేజర్ న్యూస్ (సూర్య)హనుమకొండ జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో కాకతీయ మహిళా జూనియర్ కళాశాలలో న్యాయ సేవ సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి క్షమ దేశ్ పాండే మంగళవారం న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ 18 ఏళ్లలోపు ఏ వ్యక్తితోనైనా జరిగే ఏదైనా లైంగిక చర్య అయినా పోక్సో చట్టం లైంగిక నేరంగా పరిగనిస్తారన్నారు. పోక్సో చట్టం పిల్లలను లైంగిక వేధింపుల నుండి రక్షించడానికి రూపొందించబడిందన్నారు. పోక్సో చట్టం 2012లో అమలులోకి వచ్చిందని, 2019లో సవరించబడిందన్నారు. పిల్లలపై లైంగిక నేరాలకు పాల్పడిన వారికి శిక్షలు కఠినంగా ఉంటాయని తెలిపారు. లైంగిక వేధింపులకు గురైన పిల్లల పేరు, చిరునామా, కుటుంబ వివరాలు గోప్యాంగ ఉంటాయని తెలిపారు. ఈరోజుల్లో ప్రతి ఒక్కరికి సెల్ ఫోన్ వినియోగ పెరిగిందని, అందులోనుండి మంచి మాత్రమే గ్రహించాలని,విద్యార్థి, విద్యార్థినిలు సెల్ ఫోనుకు అలవాటు పడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని చదువు, క్రీడలు, సాంస్కృతిక రంగాలలో రాణించుటకు కృషి చేయాలని, తెలిపారు. ఈ కార్యక్రమం లో



జిల్లా బాలల సంక్షేమ సమితి ఛైర్పర్సన్ అన్నమనేని అనిల్ చందర్ రావు, బాలల న్యాయ మండలి సభ్యులు డాక్టర్ కె గోపికా రాణి, జిల్లా బాలల పరిరక్షణ ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, భరోసా కేంద్రం లీగల్ అడ్వైసర్ చుక్క నీరజ, జిల్లా మహిళా శక్తి కేంద్రం స్వర్ణలత, మానస తదితరులు పాల్గొన్నారు.



## పెద్దల పండుగ కు సెలవుతో అదివాసి సంఘాల హర్షం

### తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు మోకాళ్ళ వెంకటేష్

తాడ్వాయి సెప్టెంబర్ 16మేజర్ న్యూస్ సూర్య : ఆదివాసీల పెద్దల పండుగ పురస్కరించుకొని సెలవు ప్రకటించినందుకు తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు మోకాళ్ళ వెంకటేష్ కుల పెద్దలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆదివాసీలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ పెద్దల పండుగ అని ఆయన అన్నారు. సెలవు ఇవ్వడం హర్షించదగ్గ విషయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కుల పెద్దలు ఇరుప ముత్తయ్య, గొప్ప వీరయ్య, సువర్ణబాక సమ్మక్క, గొంది సమ్మక్క, మోకాళ్ళ వెంకటేష్, తరుణ్, సుదీక్షిత్ ,సాయిరాం ,శ్రీను, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జేడీ మల్లంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఎన్నిక సమావేశం మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల తో



జెడిమల్లంపల్లి, సెప్టెంబర్16 ( మేజర్ న్యూస్ సూర్య) ములుగు జిల్లా జెడి మల్లంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమానికి ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ అధ్యర్యంలో నిర్వహించగా.మండల పార్టీ అధ్యక్ష పదవికి వివిధ గ్రామాల నుండి 7 మంది పోటీ పడగా వారికి పార్టీ మీద ఉన్నఅనుభవాన్ని మండల నాయకుల అందరి సమక్షంలో వివరించుకున్నారు.వారి వారి అనుభవాలను దృష్టిలో పెట్టుకొని మండల పార్టీ అధ్యక్ష పదవి కోసం ఎవరైతే పోటీపడుతున్నారో వారి వివరాలు మన మంత్రి వర్యులు శ్రీమతి సీతక్క గారి దృష్టికి తీసుకెళ్లి మల్లంపల్లి మండల పార్టీ అధ్యక్షుడిని ప్రకటిస్తామని తెలియచేశారు ఎంత మంది అధ్యక్ష పదవికి పోటీ పడ్డ ఒకటికి మాత్రమే అధ్యక్ష పదవి వస్తుందని రాని వారు ఎవ్వరు కూడా నిరాశ పడవద్దని రాబోయే రోజుల్లో వారి అర్హతను బట్టి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు ఎవ్వరికి పదవులు వచ్చిన రాకున్నా పార్టీ కోసం అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని పార్టీ విజయాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ కాపాల్గొన్నారుర్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ గారు, జిల్లా కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ గారు,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్ రెడ్డి గారు,ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా గారు, ,అఇఖి చైర్మన్ బొక్క సత్తి రెడ్డి గారు జిల్లా నాయకులు,మండల నాయకులు ,గ్రామ పార్టీల అధ్యక్షులు,యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ విమోచన పోరాటంలో వీర యోధులు

## నేడే సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినం

తొర్రూర్, సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సందర్భంగా పెరుమాండ్ల సంకీసలో రజాకార్లు 21 మందిని తుపాకులతో కాల్చి సజీవ దహనం చేసిన ప్రదేశం: తెలంగాణలో నిజాం రాజరిక పాలకనకు వ్యతిరేకంగా పూర్వ వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లోని 250 గ్రామాలు కలుపుకుని నాటి మానుకోట పాత తాలూకా నేటి మహబూబా బాద్ జిల్లా ప్రజలు చేసిన వీరోచిత పోరాటాలు, త్యాగాలు చరిత్రలో సువర్ణాక్షరాలుగా నిలిచిపోతాయనడం అతిశయోక్తి కాదు. వాటి ఉద్యమ జ్ఞాపకాలను నెమరేసుకునేందుకు సూర్య తెలుగు దినపత్రిక కథనం




### బ్రిటిష్ పాలన.. తర్వాత

1947 ఆగస్టు 15న బ్రిటీష్ పాలకులచే విముక్తినొంది స్వతంత్ర్య భారతావని అవతరణకు సిద్ధం కాగా, నైజాం సంస్థానాన్ని ఇండియన్ యూనియన్లో చేరదని 'ఆజాద్' హైదరాబాద్ స్వతంత్ర్య రాజ్యం)'గా ఉంటుందని నిజాం రాజు ప్రకటించారు. దీంతో తెలంగాణలో నిజాం పై తెలంగాణ విమోచన పోరాటం ఆరంభమైంది. మానుకోట తాలుకాలో సర్ మీర్జా ఉస్మాన్ అలీఖాన్ నిజాం రాచరిక పాలనతో ప్రజలు కట్టు బానిసలుగా పీడనకు గురయ్యారు.

### గార్ల తహసీల్దార్ కొడుకు జాగీరులో బయ్యారం..

గార్ల తహసీల్దార్ కొడుకు కర్కోటకుడుగా మారి ప్రజలను పీడిస్తుండడంతో పెత్తాళ్లగడ్డ వద్ద గనం వెంకట్రామయ్య నాయకత్వంలో సాయుధ దాడి జరిపారు. బయ్యారం మండలం కోటగడ్డ జమీందార్ రంగారెడ్డి దేశముఖిపై ప్రజలు వీరోచిత పోరు నడిచింది. బండ్లకుంట గ్రామంలో నిజాం సైన్యాలతో జరిగిన హోరాహోరీ పోరులో గెరిల్లా దళాల కమాండర్లు దామినేని వెంకటేశ్వరరావు, కుచర బుచ్చిమల్లుతో పాటు బండ్లకుంట గ్రామానికి చెందిన బీరవెల్లి లక్ష్మయ్య, కంబాల చంద్రయ్య ఆయలబోయిన యర్రయ్య,



సింగనబోయిన గంగయ్య, లింగయ్య, కారం మల్లయ్య, పాశం లచ్చయ్య, మాడె పాపయ్య మాడె బుచ్చయ్య, తాటి బాలయ్య మోకాళ్ల యర్రయ్య, భూర్య సక్రాల, వేములపల్లి శ్రీక్రిష్ణ తాటి లక్ష్మయ్య, తాటి యల్లయ్య పెడుగుల లక్ష్మీనర్సయ్య కుంజ ముత్తిలింగయ్య కారం గాడెయ్య, యేసె బాలయ్య, కుంజ జోగయ్యతో 20 మంది అమరులయ్యారు. 1948లో అమరులైనా వీరి పేరట బయ్యారం గాంధీ సెంటర్లో 1863లో స్మారక స్థూపాన్ని ఏర్పాటు చేసి ప్రతీ సంవత్సరం నివాళ్లర్పిస్తున్నారు. గార్ల నెహ్రూ సెంటర్లో నైజాం నవాబు పాలకులు బస చేసిన రాత్ మంజిల్, తహసీల్దార్ బజారులోని నైజాం సవాబ్ నూరోద్దీన్ సేవాసం తహసీల్దార్ బంగ్లాలు కాలక్రమేణా కూల్చివేతలతో కనుమరుగైపోయాయి.

### ఆనాటి నెల్లికుదురు రాణాపై దాడి

నెల్లికుదురు ప్రాంతంలో బంజరుదారు జానిమియా నాయకత్వాన రజాకార్లు, పోలీసులు, దొరలు యాభై గ్రామాలపై దౌర్జన్యాలు సాగించారు. గుర్తురు, అమ్మాపురం, మేదరాజుపల్లికి చెందిన దళ సభ్యులు ఓడవల్లి పుల్లయ్య, కడుదుల గోపయ్యలను నెల్లికుదురు క్యాంపునకు తీసుకువెళ్లి కాల్చి చంపారు. దీంతో అప్పట్లో మానుకోట, సూర్యాపేట ప్రాంత సాయుధ దళాలకు కమాండర్గా ఉన్న వల్లపు కొమురెల్లి, గొడుగు లక్ష్మయ్య, తీగల సత్యనారాయణరావు, మంచికంటి రాంకిషన్రావు.. రాజిరెడ్డి, నర్సింహరెడ్డి, పుల్లయ్య, తమ్మెర వెంకటరామనర్సయ్య, విప్పళ్ల వెంకట్రామయ్య, వాసిరెడ్డి కృష్ణరెడ్డి, చిర్ర లింగయ్య మరికొందరు సాయుధ దళాలు 148 సెప్టెంబర్ 1న నెల్లికుదురు పోలీస్ స్టేషన్ పై దాడులు చేశారు. మరోపక్క మడిపెల్లి, బ్రాహ్మణకొత్తపల్లి

### విమోచనోద్యమంలో నెత్తురు వడ్డీన సంకీస...

తెలంగాణ విమోచన పోరాటంలో తుమ్మె శేషయ్య నేతృత్వాన టోర్నకల్ మండలం పెరుమాండ్ల సంకీసలో సమరయోధులకు సాయుధ శిక్షణ ఇస్తున్న సమాచారంతో నిజాం సేనలు ఆ గ్రామాన్ని చుట్టు ముట్టి పొలం పనుల కు వెళ్లే 21 మందిని అడ్డుకొని ఒక చోట కూర్చొబెట్టి రాక్షసంగా కాల్చి చంపారు. ఈ మరాగతంలో కూరపాటి సత్తయ్య గండు ముత్తయ్య కాసం లక్ష్మీనర్సయ్య, బీరెడ్డి నర్సయ్య, దేశబోయిన వీరవెంకయ్య కథకం కిష్టయ్య, కనకం సర్వయ్య, గండ్రాతి రామయ్య, తేరాల గురవయ్య, తేరాల రామయ్య తేరాల బాలయ్య, నాయిని అప్పయ్య సోమన బోయిన రాములు, శెట్టి పెద్దనర్సయ్య, శెట్టి రామయ్య దాసరి కిష్టయ్య శెట్టి చిన్ననర్సయ్యలు అమరులయ్యారు. ఇందులో కొన ఊపిరితో ఉన్న కొందరిని గడ్డివాములో వేసి సజీవ దహనం చేశారు. ఆపై నిజాం మూకలు అమితానందంతో శవాలపై నడుచుకుంటూ వెళ్లాయి. వెళ్తూవెళ్తూ మరికొందరిని కాలిపోయారు. 1948 జనవరి 9న పెరుమాండ్ల సంక్షేనలో అమరుల స్మారక స్థూపాన్ని ఏర్పాటు చేశారు.

### తెలంగాణ సాయుధ పోరాట నెత్తుటి చరిత్ర

ప్రాంతాల నుంచి రాజిరెడ్డి, కొండల్ రెడ్డి నాయకత్వాన శిక్షణ పొందిన దళాలు వచ్చి నెల్లికుదురు పోలీస్ శిబిరంపై కాల్పులు జరిపాయి. ఆ తర్వాత క్రమంలో పోలీస్ పెద్ద లొంగిపోయినట్టు ప్రకటించారు. నాటి చారిత్రాత్మకైన పాత పోలీస్ స్టేషన్ భావితరాలకు గుర్తుండేలా నేటికి అలాగే ఉన్నప్పటికి ఇటీవలనే ఆ పోలీస్టేషన్ కూల్చివేసి పోలీసుల ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ నిర్వహణ కొనసాగించాలని సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం.

### పోరాటయోధులకు ఉరిశిక్ష.. రాష్ట్రపతి క్షమాభిక్ష

ఫోర్), నాజీం (ఎస్పీ)ల హత్యకు కుట్రపన్ని దంతాల పల్లి మోరివద్ద జరిగిన దాడితో పాటు కుమ్మరికుంట్ల, పెద్దముప్పారం గడీలపై చేసిన దాడులకు బాధ్యులను చేస్తూ హరిపిరాలకు చెందిన మానుకోట, సూర్యాపేట ప్రాంత సాయుధ దళాలకు కమాండర్లుగా ఉన్న పవల్లపు కొమురెల్లితో పాటు గొడుగు లక్ష్మయ్యలను అరెస్టు చేసి ఖాజా మొహినుద్దీన్ ఆధ్వర్యంలో ట్రిబుసల్

### రజాకారుల దాడితో పారిపోయాం

శెట్టి వెంకటనారాయణ, పెరుమాండ్ల సంకీస, డోర్నకల్ పై రజాకారుల సైన్యాలు తెల్లవారు జామునే గ్రామం పై విరుచుకుపడ్డాయి. దీంతో గ్రామంలో అలజడి రేగడంతో నేను ఊరిబయట ఉన్న మొక్కజొన్న రేలలో దాక్కున్నా, అప్పుడు నా వయస్సు సుమారు 13 సంవత్సరాలు ఉం టుంది. సుమారు 5 గంటల తర్వాత రజాకారులు వెళ్లిపో వడంతో అప్పుడు బయటకు వచ్చి అప్పటికే 15 మంది ని తగులబెట్టారు. దీంతో భయపడి బంధువుల ఇండ్లకు వెళ్లిపోయా. '

### విమోచన పోరాటంలో పెరుమాండ్ల సంకీసలో 21 మంది అమరత్వం

బయ్యారంలో 20 మంది అమరుల స్థూపం నెల్లికుదురు పోలీస్ శిబిరంపై సాయుధ దాడి నేడు తెలంగాణ నిజాం విమోచన దినం నియమించి ఉది శిక్ష విధించారు. దీనిపై పెద్ద ఎత్తున ఆందోళనలు కొనసాగడంతో అంతర్జాతీయ లాయర్ల సంఘం అధ్యక్షుడు డి.ఎన్ ప్రంట్ ఆధ్వర్యంలో సుప్రీం. కోర్టులో రాజ్యాంగం అమలులోకి రాకముందుకు ఉదో శిక్షణ రద్దు చేసే అవకాశం లేదని, రాష్ట్రపతి క్షమాబిక్షకు అప్పీల్ చేశారు. దీంతో అప్పటి రాష్ట్రపతి ఉరిశిక్ష రద్దుచేస్తూ యావజ్జీవ శిక్షలుగా మారుస్తూ నెల్లికుదురులో చారిత్రాత్మకమైన పోలీస్ స్టేషన్ కు ఉత్తర్వులు జారీ చేసింది. అప్పటి నుంచి కొమురెల్లి, లక్ష్మయ్య జాలున్న, గుల్బాగా జైళ్లలో 10ఏళ్లు శిక్ష అనుభవించి సత్ప్రవర్తన కింద 1969 జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా విడుదల అయ్యారు. ఇందులో వల్లపు కొమురెల్లి హరిపిరాల గ్రామానికి ప్రథమ సర్పంచ్ గా ఎన్నికై సేవలందించి 2014 మే 24న మరణించారు. రజాకారులు అకృత్యాలు చెప్పలేనివి ముల్కలపల్లి వీరస్వామి, పెరుమాండ్ల సంకేస, డోర్నకల్ రజాకారులు మా ఇంటికి సమీపంలో ఉన్న బందెల దొడ్డి వద్ద దొరికిన వారిని పట్టుకుని బందెల దొడ్డిలో హింసిస్తున్నారు. అప్పుడు నా వయస్సు సుమారు 13 ఏళ్లు ఉంటుంది ఆ అరుపులకు భయపడి నేను దూరంగా పారిపోయా తర్వాత ఇండ్ల సమీపంలోనే వారందరిని కాల్చి చంపి తగులబెట్టారని తెలిసింది. తర్వాత నేను అక్కడికి వచ్చి చూడగా కొన్ని మృతదేహాలు పాక్షికంగానే కాలిపోయి ఉన్నాయి. ఈ ఘటన చూసిన తర్వాత మా నాన్న బంధువుల ఇంటికి తీసుకువెళ్లారు. ఆపై ఆరు నెలల అనంతరం గ్రామంలో అరుగుపెట్టాం. అనేకమంది తెలంగాణ విమోచనం గావించడం కోసం విరోచితంగా పోరాడి వారి ప్రాణాలను దార పోయడం జరిగింది. వారి రక్తపు మరకలు ఇప్పటివరకు కూడా చెదరకుండా ఉండడానికి ఈ విమోచన దినమే సాక్ష్యంగా మిగిలింది.

# చాకలి ఐలమ్మ దొడ్డి కొమురయ్యను స్ఫూర్తి తో విద్యార్థులు ముందుకెళ్లాలి

## ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్



వర్ధన్నపేట సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య: దొడ్డి కమురయ్య, చకలి ఐలమ్మల ఉద్యమ స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు అనే అంశంపై మంగళవారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) వర్ధన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి ఇస్లావత్ కళ్యాణ్ అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ హాజరై మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన పోరాట పట్టిమగలిగిన గడ్డ తెలంగాణ గడ్డ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పల్లెలల్లో భూస్వాములు జమీందారులు దేశ్ముకుల దోపిడికి



అనిచివేతకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ దొడ్డి కొమురయ్యలు పోరాటాలు నిర్వహించి దోపిడీదారులను తరిమికొట్టారని అన్నారు. చాకలి ఐలమ్మ దొడ్డి కొమురయ్యను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థిని విద్యార్థులు ముందుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు జస్వంత్, తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ పండుగ నిర్వహణకు పగడ్బంది ఏర్పాట్లు

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**ప్రధాన కార్యాలయం లో ఏర్పాట్ల పై సమీక్ష**

**వెయ్యి స్థంభాల ఆలయం లో బతుకమ్మ ఏర్పాట్ల పై పరిశీలన**

వరంగల్ టౌన్, సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య: బతుకమ్మ పండుగ నిర్వహణకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఇంజనీరింగ్ సానిటేషన్ అధికారులతో బతుకమ్మ ప్రజాపాలన దినోత్సవ ఏర్పాట్లపై ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈసందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ బల్దియా పరిధి లోని హన్మకొండ లో 26 ప్రాంతాల్లో వరంగల్ పరిధి లో 20 ప్రాంతాలను బతుకమ్మ వేడుకలు నిర్వహించుకోవడానికి ఇప్పటికే గుర్తించడం జరిగిందని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో శానిటేషన్ లో భాగం గా బతుకమ్మ ఆడుకునే ప్రాంతాలను శుభ్రం గా ఉంచడం తో పాటు విద్యుత్ లైటింగ్ ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. నేడు నిర్వహించనున్న ప్రజాపాలన దినోత్సవం (తెలంగాణ విమోచన దినం)సందర్భం గా బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణ లో మేయర్ జెండా ను ఎగురవేస్తారని అందుకు అనుగుణం గా విస్తృత ఏర్పాట్లు చేయాలని కమిషనర్ తెలిపారు.

**వెయ్యి స్థంభాల ఆలయం లో పరిశీలన**

హన్మకొండ లోని ప్రసిద్ధ వెయ్యి స్థంభాల ఆలయం లో కమిషనర్ కుడా



బల్దియా అధికారులు క్షేత్ర స్థాయిలో సందర్శించి ఈనెల 21 న ఆలయం లో నిర్వహించనున్న బతుకమ్మ వేడుకల కు చేపట్టాల్సిన ఏర్పాట్లను అధికారులతో చర్చించిన కమిషనర్ తగు సూచనలు చేస్తూ బతుకమ్మ వేడుకల్లో పాల్గొనే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మంచి నీటి వసతి తో పాటు సరైన లైటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. సమావేశంలో కుడా సి పి ఓ అజిత్ రెడ్డి, బల్దియా కుడా ఈ ఈ లు రవి కుమార్ ,భీమ్ రావు, డి ఈ లు సారంగం ,సతీష్ సానిటరీ సూపర్ వైజర్ భాస్కర్, ఏ ఈ లు సానిటరీ ఇన్స్పెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.



# గోవుల సంరక్షణతో పర్యావరణ చైతన్యం సాధ్యం

**మండల గో ప్రముఖ్ కట్కూరి తిరుపతి రెడ్డి**

**వైష్ణవ టకురా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మండల స్థాయి అవగాహన పోటీలు**



గణపురం రూరల్ సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య: గోవుల సంరక్షణ ద్వారా భూసారం సంరక్షణ, కాలుష్య నియంత్రణతో పాటు పర్యావరణ చైతన్యం సాధ్యమవుతుందని మండల గో ప్రముఖ్ కట్కూరి తిరుపతి రెడ్డి తెలిపారు. వైష్ణవ టకురా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం గణపురం లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు 'గోవు – పర్యావరణ పరిరక్షణలో శాస్త్రీయ విజ్ఞానం' అనే అంశంపై మండల స్థాయి అవగాహన పోటీలను జిల్లా గో ప్రముఖ్ సదాశివరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మండల గో ప్రముఖ్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ, గోవుల సాంస్కృతిక, శాస్త్రీయ, పర్యావరణ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయడం ద్వారా వారిలో పర్యావరణ స్పృహను పెంపొందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని పేర్కొన్నారు. గణపురం ఉన్నత పాఠశాల హెచ్ఎం దేసు సతీష్ కుమార్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులలో సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథాన్ని ప్రోత్సహిస్తాయని, గోవుల పట్ల గౌరవం, పర్యావరణ సంరక్షణ బాధ్యతను విద్యార్థులు గుర్తించేలా చేస్తాయని అన్నారు.సుమారు వెయ్యి మంది విద్యార్థులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజేతలైన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసి, వారికి ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఎల్అండ్‌టి వీధిలైట్లు వెలగడం లేదని కమిషనర్ కు వినతి**



స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్16,మేజర్ న్యూస్(సూర్య):స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని బస్టాండ్ వద్దను నుంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు రాత్రి పూట ఎల్అండ్ టి వీధి లైట్లు వెలగడం లేదని వాటిని వెలిగేలా చూడాలని స్థానికులు మంగళవారం మున్సిపల్ కమిష నర్ రాధాకృష్ణకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ ఈ లైట్లు వెలగక పోవడం వలన రాత్రి పూట వాహనదారులకు,ప్రజలకు తీవ్ర ఇబ్బందులతో పాటు ప్రమాదాలు జరుగుతున్నాయని వాపోయారు.కావున అవి వెలిగేలా చూడాలని వారు కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో రాజరపు జయపాల్, సింగపురం ప్రేమ్ కుమార్, చింత ప్రవీణ్ కుమార్, సింగపురం శ్రీనివాస్, మారపాక అశోక్, గుర్రం మధుమోహన్, మాతంగి దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# టెక్స్ టైల్ పార్క్ వలస కార్మికుల పై ప్రత్యేక దృష్టి సారించాలి



**ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి**

**గ్రామాల్లో గొడవలు సృష్టించే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలి**

**గంజాయి,జూదం అరికట్టాలి**

**ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలి**

**సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**పెండింగ్ కేసులు పరిష్కరించాలి**

**ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్**

గీసుగొండ సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య) కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ లో పనిచేసే వలస కార్మికులపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ అన్నారు.వార్షిక తనిఖీలో భాగంగా మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ సంఘ్వార్ గీసుగొండ పోలీస్ స్టేషన్ సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించగా డీసీపీ పరేడ్ స్వీకరించారు.కాగా తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణం,సిబ్బంది నివాస గృహాలను పరిశీలించారు.అలాగే పోలీస్ స్టేషన్లోని సన్నిహిత కేంద్రం, మహిళల సహాయ కేంద్రం లాకప్,రికార్డ్స్ రూమ్లను తనిఖీ చేసి అవసరమైన సూచనలు ఇచ్చారు. స్టేషన్ పరిపాలనా రికార్డులు, నేర కేసుల రికార్డులు, ఎఫ్ఐఆర్ రిజిస్టర్,క్రైమ్ మ్యాపింగ్, పెండింగ్ వారెంట్లు,సీసీ కెమెరా వ్యవస్థ,ఇతర విభాగాల పనితీరును సమీక్షించారు.పర్యటనలో భాగంగా స్టేషన్ ఆవరణలో డీసీపీ మొక్కలు నాటి పచ్చదనం పెంపుదలకు కృషిచేయాలని అన్నారు.అదేవిధంగా స్టేషన్ సిబ్బందితో వ్యక్తిగతంగా మట్లాడి వారి సంక్షేమం, సౌకర్యాలు,విధుల్లో ఎదుర్కొంటున్న సమస్యలు వంటి అంశాలపై ఆరా తీశారు.సిబ్బంది



శ్రేయస్సుపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ,ఎల్లప్పుడూ క్రమశిక్షణతో, కష్టపడి పనిచేయాలని సూచించారు.సైబర్ నేరాలు నిరోధానికి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని,మహిళలపై నేరాలు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి,ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యంతో దర్యాప్తు చేయాలన్నారు.గంజాయి,గుట్కా,గుడుంబా, జూదం మరియు ఇతర అక్రమ కార్యకలాపాలు పూర్తిగా అరికట్టాలన్నారు.దొంగతన కేసులు పట్ల అప్రమత్తంగా ఉండి,పెండింగ్లో ఉన్న వాటిని వీలైనంత త్వరగా ఛేదించాలని తెలిపారు.గ్రామ పోలీస్ అధికారులు ప్రతి గ్రామాన్ని క్రమం తప్పకుండా సందర్శించి, ప్రజలతో మమేకమై సమాచారం సేకరించాలని, విపిఓ వ్యవస్థను బలోపేతం ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.గ్రామాల్లో గొడవలు సృష్టించే జాబితా సేకరించి వారిపై నిఘా పెట్టాలని సూచించారు.టెక్స్ టైల్ పార్క్ కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి పెట్టి,ఇతర రాష్ట్రాల నుండి పనిచేయడానికి వచ్చే కార్మికులపై సరైన పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు.ప్రతి గ్రామంలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,తద్వారా నేరాల నివారణ,విచారణలో సాంకేతిక సహకారం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో మామునూరు ఏసీపీ వెంకటేష్,గీసుగొండ ఎస్హెచ్ఓ ఏ.మహేందర్,ఎస్ఐలు కుమార్,రోహిత్,అనిల్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం



### పులుసం పురుషోత్తం కు 5 లక్షల చెక్కు అందజేత

### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, ములుగు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ జెడ్పీ చైర్మన్ బడే నాగాజ్యోతి

తాడ్వాయి సెప్టెంబర్ 16మేజర్ న్యూస్ సూర్య: ఏజెన్సీ ప్రాంతంలోని ములుగు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తకు అండగా ఉంటామని బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు,ని యోజక వర్గం ఇన్చార్జి బడే నాగాజ్యోతి లు కార్యకర్తలకు ధైర్యం నింపారు. మంగళ వారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో మొదట ఇటీవల అనారోగ్యానికి గురై డిశ్చార్జి అయిన జిసిసి డైరెక్టర్,పులుసు పురుషోత్తం , మాజీ జెడ్పిటిసి పులుసం సరోజనకు బిఆర్ఎస్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అందించిన ఐదు లక్షల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా మండల కమిటీ అధ్యక్షుడు దండుగల మల్లయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటూ ప్రతి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ సత్తా సాటాలని పిలుపునిచ్చారు. ప్రజల కోసం పోరాడాలని కోరారు ప్రజాబలం మనకు అండగా ఉన్నదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మన అధినేతలు కేసిఆర్, కేటీఆర్ ల పై ఎన్ని కుట్రలు చేసినా ఏమి చేయలేరని ధీమా వ్యక్తం చేశారు.కార్యకర్తలు నిత్యం ప్రజా సేవలో ఉండాలని ధైర్యంగా ముందుకు వెళ్లి ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మేడారంలో పూర్వీకులు ఏర్పాటుచేసిన సంస్కృతి సంప్రదాయాలను కాపాడాలని అన్నారు. భక్తులకు సౌకర్యాలు కల్పించాలని ప్రస్తుతం తరుణం లో ప్రతి ఒక్కరు కష్టపడాలని ఏకాభిప్రాయంతో ముందుకెళ్దామని కార్యకర్తలకు సూచించారు.కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని దిమా వ్యక్తం చేశారు.ఈసందర్భంగా పులుసం జిసిసి డైరెక్టర్,పురుషోత్తం,మాజీ జెడ్పిటిసి,సరోజన మాట్లాడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు విషయాన్ని ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తెలియజేయడంతో మాతో మాట్లాడి మాకు ఆర్థిక సహాయాన్ని అందించినందుకు కేటీఆర్ కి శిరస్సువంచి నమస్కరిస్తున్నాం.లక్ష్మణ్ బాబు కు జీవితాంతం రుణపడి ఉంటాము మాకు ఆరోగ్యం బాగోలేనప్పుడు సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పోరిక గోవింద్ నాయక్,తుమ్మ మల్లారెడ్డి,తాటి కృష్ణయ్య,కాకులమర్రి ప్రదీప్ రావు, మాజీ ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య,తాడూరి రఘు, కొమరం ధనలక్ష్మి,మాజీ జెడ్పిటిసి రామసహాయం శ్రీనివాస్ రెడ్డి, సకినాల భవాని,మాజీ మండల అధ్యక్షులు దిద్ది మోహన్ రావు, న్యూ శెట్టి రమేష్, కుడుముల లక్ష్మీనారాయణ, ఎండి వలీ బాబా, ముడతనపల్లి మోహన్, సత్యనారాయణ, ఆదిరెడ్డి, ఓదేలు, ఖంపెల్లి బాబు, గంద్రకోట సుధీర్, మాజీ సర్పంచులు జాజ చంద్రం, పులి నరసయ్య, సమ్మిరెడ్డి ,ప్రధాన కార్యదర్శి ఓబు నాగేష్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఇందారం లాలయ్య, మాజీ కోఆప్షన్ నెంబర్ దిలావర్ ఖాన్, మాజీ ఎంపీటీసీ దానక నర్సింగరావు, మండల ఉపాధ్యక్షుడు చల్ల రజనీకాంత్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ ఆలేటి ఇంద్రారెడ్డి,నాయకులు పిన్నింటి యాదిరెడ్డి ,కొండూరు నరేష్,శివరాజ్ మాజీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ హుస్సేన్, గండుభిక్షపతి,గ్రామ కమిటీ అధ్యక్షులు రంగు సత్యనారాయణ, కొర్నబెల్లి శేషగిరి ,మహిళా అధ్యక్షురాలు సోమ నాగమ్మ, యూత్ నాయకులు తడక సాయి, ఎల్పీ వెంకటేష్, సోలం రామ్, పాయం ప్రేమ్నాథ్, మై ప్రతి లక్ష్మి, నరసయ్య ,సాయిరి లక్ష్మినర్సు, మడిపెల్లి రాంబాబు,చిట్టి మల్ల సమ్మయ్య,గుడివాడ శ్రీహరి ,చల్ల గురుకుల తిరుపతి ,బీస సాంబయ్య, యలవర్తి శ్రీనివాసరావు,దత్తనపల్లి నరేందర్ గద్దల రఘు, కన్నాయిగూడెం మండల్ అధ్యక్షులు సబ్బుల సమ్మయ్య,కావీరి చిన్నికృష్ణ.పూజారి కిషోర్,మఠం వెంకటేష్,యూత్ నాయకులు దుర్గం రాజేష్,బొగ్గుల శ్రీరామ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




# అంబేద్కర్ యువజన సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

### ఏవైఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య

టేకుమట్ల సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న, బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరిట ఏర్పాటైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం 49వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ యువజన సంఘం భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ అరకొండ రాజయ్య ఆధ్వర్యంలో పుల్ల మల్లయ్య ముఖ్య అతిథిగా హాజరై ఆవిర్భావ దినోత్సవ కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం యొక్క ఆవిర్భావ దినోత్సవాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా ( వరంగల్, హనుమకొండ, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్) పరిధిలో ఈనెల 21వ తేదీన హనుమకొండలో, 26వ తేదీన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జరిగే 49వ ఆవిర్భావ దినోత్సవాలను జిల్లాలోని గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర శాఖ ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని, ఆయా శాఖలలో అనేక ఉత్తమ సేవలు అందించిన సంఘ సభ్యులకు సన్మానం, ప్రతిభ పురస్కారాలు ఉంటాయి ఇట్టి విషయంలో ఆయా జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు తగిన సమాచారం అందించాలని, అన్ని గ్రామ శాఖల ఆధ్వర్యంలో ఉదయం ఎనిమిది గంటలకు, మండల శాఖల, జిల్లా శాఖల ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు నీలిరంగు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం 1033/77 నెంబర్ గల జెండా ఆవిష్కరణ చేసుకోవాలని పుల్ల మల్లయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం నాయకులు గడ్డం సదానందం, అరె కొండ రాకేష్, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి జగన్, ఆకునూరి సమ్మయ్య అంబేద్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు.





# రైల్వే సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి
- కొత్త బజార్ వైపు 4వ లైన్ రైల్వే ప్లాట్‌ఫామ్ నిర్మించాలి
- కొత్త రైళ్లకు హాల్టింగ్ ఇవ్వాలి
- రైల్వే అండర్ పాస్ లను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన
- సేఫ్టీ కమిషనర్ డిఆర్ఎం లను సిపిఐ ప్రతినిధి బృందం కల్వకుంట అడ్డుకున్న రైల్వే పోలీసులు వాగ్వాదం
- సిపిఐ ఆందోళనలకు సంఘీభావం తెలిపి స్వయంగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్
- వాగ్వాదం అనంతరం రైల్వే సేఫ్టీ కమిషనర్ మరియు డిఆర్ఎమ్ లకు వినతి పత్రాలు అందజేత

**మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్(సూర్య):** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కొత్త బజార్ వైపు రైల్వే ప్లాట్‌ఫామ్ నిర్మించాలని కొత్త రైళ్లకు హాల్టింగ్ ఇవ్వాలని అండర్పాస్లను అభివృద్ధి చేయాలని రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ స్థానిక శ్రీనివాస థియేటర్ సెంటర్లో నిరసన ఆందోళన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్వయంగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ఆందోళనకు సంఘీభావం తెలిపి ధర్నాలో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా మానుకోట పర్యటనకు వచ్చిన సేఫ్టీ కమిషనర్ గారికి మరియు డిఆర్ఎం కి రైల్వే సంబంధిత సమస్యలపై వినతి పత్రం ఇవ్వడానికి వచ్చిన సిపిఐ బృందాన్ని అక్కడున్న రైల్వే పోలీసులు కలవకుండా అడ్డుకోనగా తీవ్ర వాగ్వాదం జరిగింది వాగ్వాదం అనంతరం ఎట్టకేలకు రైల్వే సేఫ్టీ కమిషనర్ మరియు డిఆర్ఏలకు సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.



ఈ సందర్భంగా సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ మహబూబాద్ జిల్లా కేంద్రంలో ముఖ్యంగా కొత్త బజార్ వైపు ప్రయాణికులకు ప్లాట్‌ఫామ్ లేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే నూతన ప్లాట్ఫార్మ్ నిర్మించి కొత్త బజార్ ప్రయాణికులకు ముఖ్యంగా వృద్ధులకు వికలాంగులకు మహిళలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పెరుగుతున్న జనాభా మేరకు కొత్త ఎక్స్‌ప్రెస్ రైలకు హాల్టింగ్ ఇవ్వాలని ఎక్స్‌ప్రెస్ రైళ్లలో జనరల్ బోగీల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు ముఖ్యంగా కొరివి రిక్వెస్ట్ దగ్గర ఉన్న అండర్పాస్ మరియు సిగ్నల్ కాలనీ దగ్గర ఉన్న అండర్ పాస్ ను మరమ్మతులు చేసి అభివృద్ధి చేయాలన్నారు 2014లోనే మంజూరైన నూతన ఆర్ఓబిని తక్షణమే నిర్మించాలని కోరారు ఈ సందర్భంగా స్పందించిన డిఆర్ఏ సమస్యలన్నీ పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తానని ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్ వేసేపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న వెలుగు శ్రావణ్ నక్క నాగార్జున గాదం శ్యాం ప్ర ఎండి మహమూద్ ఆబోతు అశోక్ జలగం ప్రవీణ్ వంకాయలపాటి చిరంజీవి మంద శంకర్ గాదం శ్యాంప్రసాద్ యాదవ్ తోట రమేష్ రవిచంద్రబోస్ డి రమేష్ శ్రీకాంత్ రవి పాల్గొన్నారు




# ఈ ఖరీఫ్ లో పత్తి పంట అంతేనా



- కరుణించని ప్రకృతి అకాల వర్షాలు పడడంతో పత్తి పంటకు తెగులు
- పనులు మానుకొని యూరియా కోసం రైతులు పట్టణాలకు వెళ్లిన దొరకని యూరియా
- ఏపుగా పెరిగి ఖాతా పూత కాయలు లేని పత్తి చెట్లు
- అధికారుల సహకారంతోనే యూరియా పంపిణీలో అక్రమాల?

**ఆత్మకూరు సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్ (సూర్య):** గత కొన్ని సంవత్సరాలుగా ఆత్మకూరు మండలం తో పాటు ఇతర ప్రాంతాల్లో ప్రకృతి వైపరీత్యాలు ఆకాల వర్షాలు తెగుళ్లు కల్తీ ఎరువులు పురుగు మందులు మూలంగా పెట్టుబడులు రాక రైతాంగం తీవ్ర సంక్షోభంలో నెలకొంది. పత్తి పంటలు సాగుచేసిన రైతాంగం పంటలు సంరక్షించుకునేందుకు కలుపు నివారణ చర్యలు ఎరువులు పురుగు మందులు కోసం వేలాదిగా రూపాయలు ఖర్చు చేసి సాగు చేస్తున్న పత్తి పంట పెరిగి ఖాతా పూత పత్తి కాయలు చెట్టుకు కాచాయని దాంతో తమ కష్టాలు తీరుతాయని భావించిన రైతులకు అకాల వర్షాల మూలంగా నష్టం ఏర్పడింది. గత రెండు నెలల నుండి కురుస్తున్న భారీ వర్షాల మూలంగా పత్తి పంట తెగుళ్లు సోకి ఖాతా పూత లేకుండా ఏపుగా పెరిగి వర్షాల మూలంగా వచ్చిన పత్తి కాయలు రాలిపోవడం అందుకు అవసరమైన యూరియా ఇతర ఎరువుల బస్తాలు దొరకక రైతులు ఇబ్బందులకు గురి అవ్వడం తీవ్ర స్థాయిలో నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పత్తి సాగు చేసేందుకు ఎకరాకు 30 నుండి 40 వేల పెట్టుబడి ఇప్పటికే పెట్టి పంట చేతికి వస్తుందని ఆశపడిన రైతాంగానికి అకాల వర్షాలు తీవ్రంగా దెబ్బతీశాయి. పత్తి పంట సాగు చేసిన రైతాంగానికి రెండు నుండి నాలుగు క్వింటాళ్ల పత్తి కూడా దిగుబడి వచ్చే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

అధికారులసహకారంతో యూరియా పంపిణీలో అక్రమాలు జరుగుతున్నాయి? ఖరీఫ్ సీజన్లో గతంలో ఎప్పుడు చవిచూడని యూరియా కొరత బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు అమ్మకాలు ఈ సంవత్సరం రైతాంగాన్ని ఆందోళనకు గురిచేస్తుంది. గతంలో తాము నివసిస్తున్న గ్రామాల్లోని రైతులకు ఎరువులు పురుగు మందుల దుకాణాల్లో లభించడం ఈ సంవత్సరం మాత్రం ప్రభుత్వం ప్రాథమిక సహకార సంఘాలు రైతు ఆగ్రోస్ కేంద్రాలకు యూరియా పంపిణీ బాధ్యతలను అప్పగించింది. ప్రాథమిక సహకార కేంద్రం ఆధ్వర్యంలో జరుగుతున్న పంపిణీ కేంద్రం వద్ద మాత్రమే సంబంధిత అధికారులు పోలీసు అధికారులు నిఘ ఏర్పాటు చేసి రైతులకు టోకెన్లు అందజేసి వాటి ద్వారా యూరియా పంపిణీ జరుగుతుందని పట్టణ ప్రాంతంలోని రైతు ఆగ్రోస్ సేవా కేంద్రాలకు యూరియా మంజూరు చేసినప్పటికీ పంపిణీ చేసే సందర్భంలో నిర్వాహకులకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వడం అధికారులు ఆ వైపు చూడకపోవడం ఆగ్రోస్ కేంద్రానికి ఎన్ని యూరియా బస్తాలు మంజూరై దిగుమతి అయ్యాయి. ఆ యూరియా ఏ రైతులకు అందజేస్తున్నారని నిఘా లేకపోవడంతో భారీ స్థాయిలో అక్రమాలు జరుగుతున్నాయని రైతుల ఆరోపిస్తున్నారు. యూరియా పంపిణీ సందర్భంగా



రైతుల నుండి ఆధార్ కార్డ్ పంట పట్టాదారు పాసుబుక్ జిరాక్స్ సమర్పించి యూరియా బస్తాలు కొనుగోలు చేస్తుండగా మరికొందరు రైతులకు తాము సాగు చేస్తున్న వ్యవసాయ భూమికి పట్టాదారు పాసుబుక్కు లేకపోవడం. కౌలుకు వ్యవసాయ భూమి తీసుకుని సాగు తీసుకున్న సందర్భంలో వారికి అవసరమైన వ్యవసాయ పట్టాదారు పాసుబుక్ లేకపోవడంతో అధిక ధరలకు సైతం కొనుగోలు చేసి పంటలను కాపాడుకుంటున్నామని రైతులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా యూరియా పంపిణీ కేంద్రాల వద్ద ఆ కేంద్రానికి ప్రభుత్వం నుండి ఎన్ని యూరియా బస్తాలు వచ్చాయి అవి ఎందరికి రైతులకు అందించారు అని సమగ్ర విచారణ జరిపి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు రైతు సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

# బహిరంగ సభను జయప్రదం చేయండి




**దేవరుప్పుల సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య):** భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన మహోత్తర వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ముగింపు వారోత్సవాల సందర్భంగా నేడు జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించే సిపిఎం బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ సిపిఎం మండల కార్యదర్శి ఇంటి వెంకట్ రెడ్డి సిపిఎం నాయకులకు కార్మిక వర్గానికి ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం సిపిఎం ప్రచార జాత వాహనం మండల కేంద్రానికి చేరుకున్న సందర్భంగా వారు మాట్లాడారు. తెలంగాణ ప్రాంతంలో, నిజాం పాలనలో జరుగుతున్న దోపిడీ, పీడన, వెట్టిచాకిరి, దొరలు, జమీందారులు, జాగీర్దారులకు వ్యతిరేకంగా జరిగిన మహత్తర పోరాటంలో కమ్యూనిస్టు యోధులు అనేక త్యాగాలు చేసి ప్రజలకు అండగా నిలబడినట్లు తెలిపారు. ఈ పోరాటం ఫలితంగా 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారని, 3 వేల గ్రామ రాజ్యాలు ఏర్పడ్డాయని, వెట్టిచాకిరి రద్దు చేయబడిందని, జమీందారులను గ్రామాల నుండి తరిమికొట్టారన్నారు. ఇలాంటి మహత్తర పోరాట చరిత్రను బీజేపీ వక్రీకరించి ముస్లిం రాజుకు వ్యతిరేకంగా హిందూ ప్రజల పోరాటంగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఆ పోరాటంలో అనేక మంది పోరాట యోధులు నిజాం పాలనకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడారని గుర్తు చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో జనగామ జిల్లాలో అనేక మంది అమరులయ్యారని వారి స్ఫూర్తితో జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# వీర తెలంగాణా సాయుధ పోరాటానికి వారసులు కమ్యూనిస్టులే

- వారి పోరాట వారసత్వాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తాం
- సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆకుల రాజు
- పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

**కేసముద్రం,సెప్టెంబర్ 16:** వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులే అని,ఆ స్పూర్తి తో పోరాటాన్ని ముందుకు తీసుకెళ్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట మహోత్సవాల సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళ వారం కేసముద్రం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపం వద్ద జరిగిన సభకు చాగంటి కిషన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ.. చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్ వైఖరిని తిప్పి కొట్టాలని, పిలుపు నిచ్చారు. నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చారిత్రాత్మికమైనదే కాక, భవిష్యత్తు ఉద్యమాలకు మార్గ దర్శకమైనదని, ఈ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని,వారి పోరాట వారసత్వాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తామని అన్నారు. నిజాం పాలనలో భూస్వాముల కు పెత్తందార్లకు వెట్టి చేస్తూ, దుర్భర జీవితాలు గడుపుతున్న పేద ప్రజలను ఐక్యంచేసి భూమి కోసం భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, రజాకార్లకు వ్యతిరేకంగా ఎర్రజెండా నాయకత్వంలో సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగు వేల మంది అమరులయ్యారని,జాగి ర్దారుల భూస్వాముల అధీనంలో ఉన్న భూములను స్వాధీనం చేసుకొని 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి,వేలాది గ్రామాలలో వెట్టిచాకిరి నుండి ప్రజలకు విముక్తి కలిగించిన చరిత్ర కమ్యూనిస్టులకు,ఎర్ర జెండాకు ఉందని, గుర్తుచేశారు. అలాంటి మహోత్తరమైన ప్రజా పోరాటంతో ఎలాంటి సంబంధం కాని, ఆనవాళు కూడ లేని బీజేపీ హిందూ ముస్లిం మత పోరాటంగా చిత్రికరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని ఆరోపించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై మరిన్ని పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గోడిశాల వెంకన్న, బొబ్బల యాకూబు రెడ్డి, నీరుటి జలంధర్, జల్లే జయరాజు, జాటోత్ వెంకన్న, సోమారపు ఎల్లయ్య, కదిరే రాజు, ముద్రకుల సారయ్య, తులసి మొగ్గ శేఖర్, చిక్కుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**దేవరుప్పుల సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల మండలంలోని రాజీవ్ నగర్ గ్రామానికి చెందిన పుప్పాల నరసమ్మ అంజయ్య ల చిన్న కుమారుడు పుప్పాల హరీష్ (25) మృతి చెందగా విషయం తెలుసుకున్న చిన్నమడూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మైదం జోగేశ్వర్ మంగళవారం హరీష్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మున్నూరు కాపు సంఘం నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి మండల స్థాయి ఎస్జిఎఫ్ క్రీడలు: ఎంఈఓ సునీత రాణి



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 16(మేజర్ న్యూస్ సూర్య):** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నేటి నుంచి మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ సునీత రాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భీమదేవరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 17,18 తేదీల్లో ఈ పోటీలు నిర్వహించబడతాయన్నారు. ఈ క్రీడలు అండర్-14, అండర్-17 వయస్సు గల బాల బాలికల కోసం అథ్లెటిక్స్, ఖో ఖో, వాలీబాల్, కబడ్డీ, చెస్, బ్యాట్మెంటన్ వంటి అనేక విభాగాల్లో జరుగుతాయని పేర్కొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారు జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికవుతారని తెలిపారు. ఈ క్రీడల్లో పాల్గొని మంచి నైపుణ్యం ప్రదర్శించాలని విద్యార్థులకు సూచించారు.

## దేవాదుల కెనాల్ గండి పూడ్చివేస్తాం: ఏఈ అరవింద్



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 16(మేజర్ న్యూస్ సూర్య):** దేవాదుల నార్త్ కెనాల్ గండికి మరమ్మత్తులు చేపట్టి పూడ్చివేస్తామని దేవాదుల ఏఈ మర్రి అరవింద్ అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని విశ్వనాథ కాలనీ సమీపంలో ధ్వంసమైన దేవాదుల నార్త్ కెనాల్ కాలువను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీరు వృధాగా పోకుండా కాల్వ మరమ్మత్తు పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి 20 రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు. రైతులకు నష్టం జరగకుండా అన్ని విధాల చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఆయన వెంట సిబ్బంది రఫీ, కాంగ్రెస్ నాయకులు వల్లెపు మహేందర్ ఉన్నారు.

# క్రీడల్లో రాణించిన వారికి బంగారు భవిష్యత్తు

## - ఎంఈఓ రాందాసు
## - 69వ ఎస్ జి ఎఫ్ మండలస్థాయిక్రీడలుప్రారంభించిన మండల విద్యాశాఖ అధికారి

**నెల్లికుదురు సెప్టెంబర్ 16మేజర్ న్యూస్(సూర్య)** క్రీడల్లో రాణించిన వారికి విద్యా ఉద్యోగాలతో మెండుగా అవకాశాలు లభించి బంగారు భవిష్యత్తు ఉంటుందని మండల విద్యాశాఖ అధికారి ఏ రాందాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మండల స్థాయి పోటీలను మండలవిద్యాశాఖఅధికారి రాందాసు ప్రారంభించారు. అనంతరంఆయన మాట్లాడుతూ 14,17 సంవత్సరాల బాల బాలికలకు వేరువేరుగా కబడ్డీ కోకో వాలీబాల్ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ క్రీడల్లో మొత్తం 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు 14 సంవత్సరాల విభాగం పోటీల్లో 36 మందిని 17 సంవత్సరాలు విభాగాల్లో కబడ్డీ కోకో వాలీబాల్ పోటీల్లో మొత్తం 36 మందిని మండల స్థాయి నుంచి మొత్తం 72 మంది క్రీడాకారులను జోనల్ స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు, జోనల్ స్థాయి పోటీలు త్వరలో నిర్వహించబడునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీజీహెచ్ఎంలు ఎం రవి వాణిశ్రీ ఎస్ జి ఎఫ్ జిల్లా సెక్రెటరీ సత్యనారాయణ కేసముద్రం జోన్ సెక్రెటరీ హిమాం సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ సిహెచ్ ఐలయ్య పీడీలు ప్రవీణ్ శ్రీనివాస్ వనిత ఉపాధ్యాయ సంఘాల నాయకులు కొత్త నరసింహారెడ్డి రమేష్ రాజు పాల్గొన్నారు.



# పోషణ్ బి పడాయి బి అనే ప్రోగ్రాం పై శిక్షణ తరగతులు

## - పాల్గొన్న సిడిపిఓ సత్యవతి



**కొడకండ్ల,సెప్టెంబర్16మేజర్ న్యూస్ (సూర్య)** కొడకండ్ల ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న కొడకండ్ల,పాలకుర్తి,దేవరుప్పుల మూడు మండలాలలోని అన్ని అంగన్వాడీ టీచర్లకు పోషణ్ బి పడాయి బి అనే ప్రోగ్రాం పై శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని రామవరం రైతు వేదిక మరియు కొడకండ్ల ఐకెపి సెంటర్లో రెండు బ్యాచిలుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిడిపిఓ సత్యవతి మాట్లాడుతూ పోషణ్ బి పడాయి బి అనే కార్యక్రమంలో అంగన్వాడీ లో అవలంబిస్తున్న ప్రీస్కూల్ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధతో అందరి పిల్లలుకు ఆట పాటలతో చిన్న తనం నుంచే పిల్లలకు మంచి అలవాట్లు దినచర్యను నేర్పిస్తూ ప్రైవేటు స్కూల్ దీటుగా విద్యను అందించడం తో పాటు చక్కటి పోషకాహారం అందిస్తూ చక్కటి కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ సరళ,సావిత్రి శ్రీదేవి, తహార బేగం ఝాన్సీ రాణి, ఆసిస్టెంట్స్ శరత్ బాబు, నవీన్ నాయుడు పోషణ అభియాన్ కోఆర్డినేటర్ సోమయ్య అంగన్వాడీ టీచర్లు మహిముద, శ్రీలత, సువర్ణ, నిర్మల,బిక్షమ్మమ్మ,రేణుక పాల్గొన్నారు.

# పండ్ల మొక్కల సాగు అత్యంత లాభదాయకం

## - ఏఈఓ చందన




**నెల్లికుదురు సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్(సూర్య)** అంతర పంటలుగా పండ్ల మొక్కలసాగు అత్యంత లాభదాయకం అని ఏఈఓ చందన అన్నారు. మంగళవారం మండలంలోని ఎర్రబెల్లిగూడెం గ్రామంలో ఐటిసి- ఎం ఎస్ కె భద్రాచలం వారి సహకారంతో ఎఫర్ట్ సంస్థఆధ్వర్యంలో అంతర పంటలుగా వివిధ రకాల పండ్ల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి శ్రీమతి చందన ఏఈఓ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూప్రస్తుత తరుణంలో రైతులు వ్యవసాయంలో వస్తున్న నూతన ఆధునిక వ్యవసాయ పద్ధతులకు అనుగుణంగా వ్యవసాయంలో మార్పులు చేసుకోవాలన్న అవసరం చాలా ఉందని అన్నారు. రైతులు ప్రధాన పంటలతో పాటు అంతర పంటలుగా వివిధ రకాలైన పండ్ల జాతి మరియు అపరాల జాతులకు సంబంధించిన పంటలు సాగు చేయడం వలన అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు. ప్రధానంగా దీర్ఘ కాలపు పంటలైన ఆయిల్ ఫామ్ తోటలు, జామాయిల్ వంటి తోటల యందు అంతర పంటలుగా పండ్ల మొక్కలు తక్కువ కాలపరిమితి గల పంటలైన మొక్కజొన్న పెసర మినుము కందులు వేరుశనగ వంటి పంటలను సాగు చేసుకోవచ్చని సూచించారు. ఫలితంగా రైతులు అదనపు ఆదాయం గడించడమే కాకుండా పంట అవశేషాలను భూమిలో కలియదునుడం వలన భూసారం వృద్ధి చెందుతుందని సూచించారు. సంస్థ వారు గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం రైతులను చైతన్యపరిచి పలురకాల సహకారాలు అందించడం సంతోషకరమని ఇలాగే సంస్థ రైతుల పక్షాన కార్యక్రమాలు చేపట్టడం సూచించారు. పండ్ల మొక్కల పెంపకం కార్యక్రమంలో భాగంగా మామిడి జామ పనస మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్, మత్స్యశాఖ అధ్యక్షులు బండారి మల్లయ్య, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి గుండెబోయిన అశోక్, గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు గుండెబోయిన బాలకృష్ణ,పనికిర విజేందర్, గ్రామరైతులుగాదె అశోక్, హరికృష్ణ,బైసమల్లు,సంస్థప్రతినిధులువంగాలరవీందర్ పాల్గొనడం జరిగింది.


# ఓజోన్ పొర సంరక్షణ పై విద్యార్థులకు అవగాహన





**కేసముద్రం,సెప్టెంబర్ 16:** ప్రపంచ ఓజోన్ పొర సంరక్షణ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం మండలం లోని కల్వల జడ్పీ హైస్కూల్ నందు విద్యార్థులకు ఓజోన్ పొర సంరక్షణ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత O3 ఆకారంలో ఓజోన్ పొర విశిష్టతను తెలియజేసే చిత్రాన్ని, విద్యార్థుల చేత గొడుగు లాగా సంరక్షణగ సూచించే విధంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ మాట్లాడుతూ...ఓజోన్ పొరను ఒక గొడుగు లాగా అందరం కలిసికట్టుగా సంరక్షించాలని, కాలుష్యాన్ని నివారించి మొక్కలను పెంచడం ద్వారా మాత్రమే అది సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు పిడి కొప్పుల శంకర్ పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ లో మాక్ పోలింగ్



**కేసముద్రం,సెప్టెంబర్ 16: కేసముద్రం** మండలం, కల్వల మోడల్ స్కూల్, కళాశాలలో ఎలక్షన్ పై విద్యార్థులకు అవగాహన కోసం ప్రిన్సిపాల్ పరిమి నవీన్ పర్యవేక్షణ లో మంగళ వారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఎన్నికల నిర్వహణ, పోలింగ్, ఈవీఎంపై ఓటింగ్ విధానం, కౌంటింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలింగ్ కొనసాగించారు. దేశంలో,రాష్ట్రంలో, స్థానిక సంస్థల ఎలక్షన్స్ ఎలా జరుగుతాయో ప్రత్యక్షంగా చూపించారు. పిల్లల నుండి పోటీ చేయు అభ్యర్థులతో నామినేషన్ వేయించారు. నియమావళి, ఓటర్ లిస్టు, బ్యాలెట్ పేపర్ ద్వారా మొత్తం ప్రక్రియను నిజమైన ఎన్నికల తరహాలో నిర్వహించారు. విద్యార్థులంతా ఓటు వేశారు. ఎలక్షన్ అధికారులుగా వ్యవహరించిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు యాకయ్య, శ్వేత, విజయ కుమారి, పూర్ణచంద్ర లను ప్రిన్సిపాల్ అభినందిం చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమయ్య,నరసయ్య, దుర్గాప్రసాద్,ఫిజికల్ డైరెక్టర్ లలిత, ప్రవళిక, అరుణ బాయ్, కృష్ణ నాయక్, పార్థసారథి, వీరబాబు,దుర్గాప్రసాద్, చంద్రశేఖర్,రేణుక, విద్యార్థులు తేజశ్రీ, శివాని యశ్వంత్ యాకాంబరం, నవీన్,వర్షిని పాల్గొన్నారు.

# నేడే స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్ ప్రారంభం

## - వైద్యాధికారి డా. గుగులోతు రవి

**మరిపెడ,సెప్టెంబర్ 16,మేజర్ న్యూస్(సూర్య):** కేంద్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్య పరిరక్షణను మెరుగుపరచడం,మెరుగైన వైద్య సేవల ద్వారా కుటుంబాలను,దేశాన్ని బలవంతం చేయడం అనే దృఢమైన లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 'స్వస్థ్ నారీ – సశక్త్ పరివార్ అభియాన్' ను రూపొందించిందని, ఈ కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్ర మోదీ నేడు ఇండోర్‌లో ప్రారంభించనున్నట్లు మరిపెడ పీహెచ్సీ వైద్యాధికారి డా. గుగులోతు రవి నాయక్ మంగళవారం తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అక్టోబరు 2 వరకు దేశ వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించనున్నారు. కాగా నేడు మరిపెడలో స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రు నాయక్ ప్రారంభం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కమల, పీహెచ్ఎన్వో మంగమ్మ, సూపర్వైసోర్ కృష్ణ,సుదర్శన్,ఆచార్యులు, లక్ష్మి కుమారి,మాధవి,పల్లె దవాఖాన సిబ్బంది సిరి, ఝాన్సీ,సాయిశ్రీ, ఉపేంద్ర, సౌజన్య, తరిణి, ఏఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.



# కాంటిజెంట్ వర్కర్స్ తమ పోరాటాల ద్వారా నెలకు
# పదహారు వేల జీతాన్ని సాధించుకున్న దాన్ని పదివేలకు కుదించడం సిగ్గుచేటు

- డైలీ వేజ్ కాంటిజెంట్ వర్కర్స్ ను వెంటనే పర్మినెంట్ చేయాలి
- పిడిఎస్ యు మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఇడం పాక శ్రీశైలం

**కొత్తగూడ సెప్టెంబర్ 16 (మేజర్ న్యూస్ (సూర్య)** హాస్టల్స్ లలో పనిచేస్తున్న డైలీ వెజ్ కాంటిజెంట్ వర్కర్స్ ల జీతాలను పాత కలెక్టర్ గెజిట్ ప్రకారం అందించాలని, కాంటిజెంట్ వర్కర్స్ ల జీతాలను తగ్గించడాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా గత ఐదు రోజుల నుండి నిరవధిక సమ్మె కొనసాగిస్తున్న కాంటినెంట్ వర్కర్స్ కు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, పి డి ఎస్ యు భారత కార్మిక సంఘాల సమైక్య ఐ ఎఫ్ టి యు తమ సంపూర్ణ సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యు) మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల మరియు హాస్టల్స్ లలో పనిచేస్తున్న కాంటినెంట్ వర్కర్స్ ల జీతాలను 16 వేల నుండి పదివేలకు కుదించడం సంబంధిత ఐటిడిఏ అధికారులకు గాని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సరైంది కాదని వారు అన్నారు. కాంటిజెంట్ వర్కర్స్ తమ పోరాటాల ద్వారా సాధించుకున్న జీతాలను నేటి ప్రభుత్వం అన్ని జిల్లాలలో కాకుండా కొన్ని జిల్లాల్లో మాత్రమే తగ్గించడం వల్ల వాళ్ళ బ్రతుకు అగమ్య గోచరంగా మారుతుందని వారు అన్నారు. ఇప్పటికే వారు సమ్మె చేస్తున్న సందర్భంగా విద్యార్థులకు మూడు పూటలా వంటలు వండడానికి వర్కర్స్ నిరాకరించడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. సరైన సమయానికి పాఠశాలకు వెళ్లలేక పోతున్నారు మరుగుదొడ్లు నీటుగా లేక వాటిని శుభ్రం చేసే సిబ్బంది లేక విద్యార్థులు అనారోగ్య బారిన పడే ప్రమాదం ఉందని వారు అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి కాంటిజెంట్ వర్కర్స్ ,డైలీ వేజ్ వాళ్లను పర్మినెంట్ చేసి, పెండింగ్ లో ఉన్న జీతాలను తక్షణమే రిలీజ్ చేసి పాత కలెక్టర్ గెజిట్ ప్రకారం వారికి జీతాలు నెల నెల మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దసరా సంక్రాంతి వేసవి సెలవులలో జీతాలు ఇచ్చి వేతనంతో కూడిన వారాంతపు సెలవులు అమలు చేయాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి బూర్క బుచ్చి రాములు, సువర్ణపాక పుల్లక్క, పివైఎల్ ప్రధాన కార్యదర్శి, తాళ్లపల్లి ప్రభాకర్, ఐఎఫ్టియు మోటార్స్ వర్కర్ యూనియన్ రాష్ట్ర నాయకులు భూక్యరామ్ సింగ్, వీరారెడ్డి, దినేష్, దనుసరి సారయ్య తదితరులు పాల్గొన్నారు.



# హాస్టల్ డైలీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

## - ఐదవ రోజు నిరాహార దీక్షలో పాల్గొన్న డైలీ వర్కర్లు

**గూడూరు సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్( సూర్య):** తమ సమస్యలు పరిష్కరించాలని గత నాలుగు రోజులుగా మండలంలోని సీతానగరం గిరిజన ఆశ్రమ పాఠశాలలో మంగళవారం రోజున దీక్షలో కూర్చున్న ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న రోజువారి వర్కర్లు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా గిరిజన ఆశ్రమ పాఠశాలలోని హాస్టల్లో డైలీ వైస్ కాంటినెంట్ పార్ట్ టైం వర్కర్లుగా 30 సంవత్సరాల నుండి జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లిస్తున్నారని జీవో నెంబర్ 212 జీవోను సవరించి 2014 నాటికి ఐదు సంవత్సరాల నుండి సర్వీసులో ఉన్న వారందరినీ రెగ్యులర్ చేయాలని పెండింగ్ వేతనాలు చెల్లించాలని జీవితకాలం పనిచేసిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందేలా చూడాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పార్వతమ్మ సారయ్య, సదయ్య, శాంత వీరస్వామి జయవరం రమేష్ లు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబానికి రూ.2 లక్షలు అందజేత



**కేసముద్రం,సెప్టెంబర్ 16:** కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాదారు బబ్బూరు యాకలక్ష్మి ఇటీవల అకాల మృతి చెందింది. మృతురాలు బబ్బూరు యాకలక్ష్మి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎంజేజే బివై పథకంలో రూ. 436 చెల్లించి తమ పేరు నమోదు చేసుకున్నారు. యాకలక్ష్మి మరణంతో తన పేరు మీద తీసుకున్న పథకం క్లైమ్ మొత్తం రూ. 2 లక్షలు ఖాతాదారు నామీనీ అయిన బబ్బూరు రవికి మంగళవారం యుబీఐ కేసముద్రం బ్రాంచ్ మేనేజర్ అందజేశారు.ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ.. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాదారులు అందరూ పీఎంజెజె బి వై, పిఎంఎస్ బి వై, ఏపీ వై స్కీమ్ లు నమోదు చేసుకోవాలని తద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కలుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో అర్పణపల్లి బ్యాంకుమిత్ర సింగని యాదమ్మ పాల్గొన్నారు.

# భూ సేకరణకు రైతులు సహకరించాలి

## -: ఆర్డీవో రాథోడ్ రమేష్



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 16(మేజర్ న్యూస్ సూర్య):** గౌరవెల్లి ప్రాజెక్టు నుంచి వచ్చే కెనాల్ కాలువ నిర్మాణం కోసం భూ సేకరణకు రైతులు సహకరించాలని హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్ కోరారు. మంగళవారం భీమదేవరపల్లి మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో రైతులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముత్తారం, మల్లారం, ముస్తఫాపూర్ గ్రామాల రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూసేకరణ కోసం రైతుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ కాలువ నిర్మాణానికి భీమదేవరపల్లి మండలంలోని 10 గ్రామాల్లో సుమారు 40 కిలోమీటర్ల మేర కెనాల్ ఏర్పాటు చేసేందుకు కసరత్తు జరుగుతుందన్నారు. కెనాల్ లో భూములు కోల్పోతున్న రైతులకు మార్కెట్ విలువ ప్రకారం పరిహారాన్ని ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు. భూమి కోల్పోతున్న రైతులందరికీ న్యాయం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాజేష్, డిఈ చైతన్య, డిప్యూటీ తహసిల్దార్ సూర్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయునికి ఘన సన్మానం



**తరిగొప్పుల సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్** సూర్య మండలంలోని అబ్దుల్ నాగారం ప్రాథమిక పాఠశాల లో పనిచేస్తు పదోన్నతి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయుడు బత్తిని వీరస్వామి కి పాఠశాలలోని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా అబ్దుల్ నాగారం అభివృద్ధి ప్రదాత తెలంగాణ సీడ్స్ మాజీ డైరెక్టర్ అర్జుల సంపత్ రెడ్డి, సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి లు హాజరై మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో బదిలీలు సహజం అని వీరస్వామి పాఠశాలకు చేసిన ఎనలేని సేవలు చేశారని పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచి అమ్మ ఆదర్శ పాఠశాల తీసుకువచ్చి విద్యార్థుల కు మంచి ఫలితాలు అందజేసి ఉపాధ్యాయ వృత్తిని ఎంతో అంకితభావంతో సుదీర్ఘకాలంగా ఈ పాఠశాలలో పనిచేసే విద్యార్థుల ప్రేమానురాగాలను తల్లిదండ్రుల మన్ననలను పొందరన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సుజాత, స్వరూప, లిల్లీ మేరీ, సంతోష్ కుమార్, సుదర్శన్ బాబు, ఖాదర్ పాషా, రాజు, విద్యార్థుల తల్లిదండ్రులు మూల మహేష్, సుధాకర్, శైలజ, పాల్గొన్నారు.

# ప్రారంభమైన జోనల్ 69వ ఎస్‌జిఎఫ్ఐ క్రీడలు

- శారీరక మానసిక వికాసానికి క్రీడలు దోహదం చేస్తాయి: డిఇఓ రంగయ్య నాయుడు
- 600 మంది క్రీడాకారులకు భోజన సదుపాయం కల్పించిన ..కంది గోపాల్ రెడ్డి
- క్రీడాకారుల దుస్తులకు 50 వేల రూపాయలు అందించిన.. తొగురు చెన్నారెడ్డి





**చెన్నారావుపేట సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య** : చెన్నరావుపేట సిద్ధార్థ హై స్కూల్ ఆవరణలో 69వ ఎస్‌జిఎఫ్ఐ చెన్నారావుపేట మరియు నెక్కొండ జోనల్ క్రీడోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తేజావత్ జయ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఈఓ రంగయ్య నాయుడు హాజరై, విద్యార్థులకు క్రీడల ద్వారా క్రమశిక్షణ, పోటీ తత్వం, సహన శక్తి వంటి విలువలు పెంపొందు తాయని క్రీడాకారులను ఉత్తేజపరిచేలా సందేశం ఇచ్చారు. తాను స్వయంగా స్విమ్మర్ నని, విద్యార్థి దశలో క్రీడలపై ఆసక్తితో ఉన్నందునే అవి శారీరక మానసిక వికాసం పెంపొందించడానికి దోహదపడ్డాయి అని స్వీయ అనుభవాలను విద్యార్థులకు వివరించారు. నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పోటీ తత్వంతో క్రీడల్లో పాల్గొని, గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని కోరారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం తేజావత్ జయ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. జోనల్ కార్యదర్శి వీరగోని స్వప్న ఆధ్వర్యంలో అండర్-17 ,అండర్ 14 ఖోఖో,వాలీబాల్, కబడ్డీ పోటీలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ క్రీడోత్సవాల నిర్వహణకు, మెమెంటోలకు మరియు క్రీడాకారుల దుస్తులకు తొగరు చెన్నారెడ్డి 50వేల రూపాయలు అందించారు. సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి 600 మంది క్రీడాకారులకు భోజనాలు, స్టేజి అలంకరణ మరియు ఇతర వసతులు కల్పించారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా విద్యాశాఖ ఏ ఎం ఓ సుజన్ తేజ, జిల్లా పరిక్షల బోర్డు కార్యదర్శి గారె కృష్ణమూర్తి, వరంగల్ జిల్లా ఎస్జిఎఫ్ఐ సెక్రెటరీ సారంగపాణి, సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి, ఎంపీడీవో శ్రీవాణి, జోనల్ సెక్రెటరీ వీరగోని స్వప్న, నెక్కొండ ఎంఈఓ రవికుమార్, ఎస్ రమేష్, పాపయ్యపేట స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ప్రభాకర్ రావు , వ్యాయామ ఉపాధ్యాయులు సుధాకర్, బిక్షపతి,రమేష్, సతీష్ ,మంజుల, సుజాత, కమలమ్మ, నరసింహ రాములు తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో చెన్నారావుపేట మరియు నెక్కొండలోని వివిధ ఉన్నత పాఠశాలల నుంచి 600 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. రెండు రోజులపాటు క్రీడల నిర్వహణ జరగనుంది. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఈ క్రీడోత్సవాలను వీక్షించి క్రీడాకారులను అభినందించారు.



# వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యం వహించకూడదు

## - జెడ్పీ సీఈవో రవి నాయక్

**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 16(మేజర్ న్యూస్ సూర్య):** వసతి గృహాల నిర్వహణలో వార్డెన్లు నిర్లక్ష్యం వహించకూడదని హనుమకొండ జడ్పీ సీఈవో రవి నాయక్ అన్నారు. మంగళవారం భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ బాలికల, ఎస్సీ వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లోని పలు రికార్డులు, ఆహార పదార్థాలు, దినసరి మెనూ, మరుగుదొడ్లు, పడక గదులను పరిశీలించారు. విద్యార్థుల ఆహారం నాణ్యతలో ఎటువంటి లోపం ఉండకూడదని వార్డెన్లకు సూచించారు. వసతి గృహాల్లోని సమస్యలను గూర్చి వార్డెన్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముల్కనూర్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు. ఆయన వెంట ఎంపీడీవో వీరేశం, పంచాయతీ కార్యదర్శి పూర్ణచందర్, ఉన్నారు.



# ఫోటో ఎక్స్‌పోవాల్ పోస్టర్ను ఆవిష్కరించిన ఎస్సై



**తరిగొప్పుల సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య** హైదరాబాదులో ఈనెల 19 నుంచి 21 వరకు నిర్వహించే ఫోటో ఎక్స్‌పోవాల్ పోస్టర్ను తరిగొప్పుల ఎస్సై గుగులో శ్రీదేవి మంగళవారం రోజున పోస్టర్ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు పోలోజు రాజేష్ ఫోటోగ్రాఫర్ల జిల్లా ఉపాధ్యక్షులు సుంకర యాదగిరి యాదవ్ జిల్లా సహాయ కార్యదర్శి మేరోజు సుధాకర్ గౌరవ మండల అధ్యక్షులు నాం శ్రీనివాస్ పటేల్ రామ్ బ్రహ్మచారి శ్రీకాంత్ తిరుమలేష్ అరవింద్ సాయి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాహన ధ్రువపత్రాలు తప్పనిసరి



**దేవరుప్పుల సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య):** వాహనదారులు ఆర్టీవో నియమ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పోలీస్ కంట్రోల్ రూమ్ ఏరియా ట్రైయిని మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ లు (ఎంవిఐ) సంపత్ గౌడ్ మహేష్ గౌడ్ లు అన్నారు. మంగళవారం దేవరుప్పుల మండల కేంద్రంలోని జనగామ - సూర్యాపేట జాతీయ ప్రధాన రహదారిలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని, వాహనాలను నిర్ణీత వేగంలో నడపాలని తెలిపారు. ఆర్టీవో నియమ, నిబంధనలు అతిక్రమిస్తే చట్టరీత్యా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# భగీరథ వాకర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం





**హసన్పర్తి, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్ (సూర్య).** భగీరథ వాకర్స్ అసోసియేషన్ హసనపర్తి సర్వసభ్య సమావేశము మంగళవారం జరిగినది. గతంలో ఏర్పడిన కమిటీ కాలపరిమితి రెండు సంవత్సరాలు ముగిసినందున మళ్లీ నూతన కమిటీని ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కందుకూరి చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శిగా దాసరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా చిలగాని మోహన్, మేకల సునీల్ కార్యదర్శిలుగా ఇనుగాల పెద్దిరెడ్డి, గౌరీశెట్టి శ్రీనివాస్, కోశాధికారిగా చింతల విశ్వేశ్వర్, గౌరవ అధ్యక్షులుగా మండల బిక్షపతి, పోతరాజు సారంగపాణి, గౌరవ సలహాదారులుగా ఏ.తిరుపతి రెడ్డి, పాపిశెట్టి కోటిలింగంలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ, వాకర్స్ కలసి శ్రమదానం చేసి కట్టపైన పెరిగిన పిచ్చిమొక్కలు, గడ్డిని తొలగించడము జరిగినది. ఈ కార్యక్రమములో నూతన కమిటీతోపాటు 40 మంది వాకర్స్ పాల్గొన్నారు. భగీరథ వాకర్స్ అసోసియేషన్ లో గల ప్రతి ప్రాథమిక సభ్యుడు రెండు సంవత్సరాలకు సభ్యత్వ నమోదు కింద 500 రూపాయలు చెల్లించవలెనని, సభ్యులు చెల్లించిన డబ్బులను గ్రౌండ్ మెంటనెన్స్ కొరకు మాత్రమే వాడాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.

# ఈ సంవత్సరం ఖరీఫ్‌లో పత్తి పంట అంతేనా

- కరుణించని ప్రకృతి అకాల వర్షాలు పడడంతో పత్తి పంటకు తెగులు
- పనులు మానుకొని యూరియా కోసం రైతులు పట్టణాలకు వెళ్లిన దొరకని యూరియా
- ఏపుగా పెరిగి ఖాతా పూత కాయలు లేని పత్తి చెట్టు
- అధికారుల సహకారంతోనే యూరియా పంపిణీలో అక్రమాలు?



**నడి కూడ సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య** గత కొన్ని సంవత్సరాలుగా నడికుడ మండలం తో పాటు ఇతర ప్రాంతాల్లో ప్రకృతి వైపరీత్యాలు ఆకాల వర్షాలు తెగుళ్లు కల్తీ ఎరువులు పురుగు మందులు మూలంగా పెట్టుబడులు రాక రైతాంగం తీవ్ర సంక్షోభంలో నెలకొంది. పత్తి పంటలు సాగుచేసిన రైతాంగం పంటలు సంరక్షించుకునేందుకు కలుపు నివారణ చర్యలు ఎరువులు పురుగు మందులు కోసం వేలాదిగా రూపాయలు ఖర్చు చేసి సాగు చేస్తున్న పత్తి పంట పెరిగి ఖాతా పూత పత్తి కాయలు చెట్టుకు కాచాయని దాంతో తమ కష్టాలు తీరుతాయని భావించిన రైతులకు అకాల వర్షాల మూలంగా నష్టం ఏర్పడింది. ఈ ఖరీఫ్ సీజన్లో గత సంవత్సరం మిర్చి పంట పండించి తీవ్రంగా నష్టపోయిన రైతాంగం అందుకు ప్రత్యామ్నాయంగా పత్తి ఎక్కువగా సాగు చేస్తున్నారు. గత రెండు నెలల నుండి కురుస్తున్న భారీ వర్షాల మూలంగా పత్తి పంట తెగుళ్లు సోకి ఖాతా పూత లేకుండా ఏపుగా పెరిగి వర్షాల మూలంగా వచ్చిన పత్తి కాయలు రాలిపోవడం అందుకు అవసరమైన యూరియా ఇతర ఎరువుల బస్తాలు దొరకక రైతులు ఇబ్బందులకు గురి అవ్వడం తీవ్ర స్థాయిలో నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పత్తి పంటలను కాపాడుకునేందుకు రైతులు యూరియా బస్తాల కోసం పట్టణాలకు వెళ్లడం అక్కడ భారీ స్థాయిలో రైతులతో క్యూలైన్లో ఉండడం ఉదయం నుండి సాయంత్రం వరకు యూరియా పంపిణీ కేంద్రాల వద్ద లైన్లో ఉన్నప్పటికీ కొందరు రైతులకు మాత్రమే యూరియా లభించడం రాజకీయ నేతలు పరపతి ఉన్న వారికి అధికారులతో పరిచయం ఉన్నటువంటి రైతులకు మాత్రం పదుల సంఖ్యలో యూరియా బస్తాలు దొరుకుతుండగా ఎకరం రెండు ఎకరాలు రైతులకు మాత్రం యూరియా బస్తాలు దొరకక పంటలు తీవ్రస్థాయిలో నష్టం చూస్తున్నామని రైతులు ఆందోళన చెందుతున్నారు.పత్తి సాగు చేసేందుకు ఎకరాకు 30 నుండి 40 వేల పెట్టుబడి ఇప్పటికే పెట్టి పంట చేతికి వస్తుందని ఆశపడిన రైతాంగానికి అకాల వర్షాలు తీవ్రంగా దెబ్బతీశాయి. పత్తి పంట సాగు చేసిన రైతాంగానికి రెండు నుండి నాలుగు క్వింటాళ్ల పత్తి కూడా దిగుబడి వచ్చే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

అధికారుల సహకారంతో యూరియా పంపిణీ లో అక్రమాలు జరుగుతున్నాయి?

ఖరీఫ్ సీజన్లో గతంలో గతంలో ఎప్పుడు చవిచూడని యూరియా కొరత బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు అమ్మకాలు ఈ సంవత్సరం రైతాంగాన్ని ఆందోళనకు గురిచేస్తుంది. గతంలో తాము నివసిస్తున్న గ్రామాల్లోని రైతులకు ఎరువులు పురుగు మందుల దుకాణాల్లో లభించడం ఈ సంవత్సరం మాత్రం ప్రభుత్వం ప్రాథమిక సహకార సంఘాలు రైతు ఆగ్రోస్ కేంద్రాలకు యూరియా పంపిణీ బాధ్యతలను అప్పగించింది. ప్రాథమిక సహకార కేంద్ర ఆధ్వర్యంలో జరుగుతున్న పంపిణీ కేంద్రం వద్ద మాత్రమే సంబంధిత అధికారులు పోలీసు అధికారులు నిఘ ఏర్పాటు చేసి రైతులకు టోకెన్లు అందజేసి వాటి ద్వారా యూరియా పంపిణీ జరుగుతుందని పరకాల ప్రాంతంలోని రైతు ఆగ్రోస్ సేవా కేంద్రాలకు యూరియా మంజూరు చేసినప్పటికీ పంపిణీ చేసే సందర్భంలో నిర్వాహకులకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వడం అధికారులు ఆ వైపు చూడకపోవడం ఆగ్రోస్ కేంద్రానికి ఎన్ని యూరియా బస్తాలు మంజూరై దిగుమతి అయ్యాయి. ఆ యూరియా ఏ రైతులకు అందజేస్తున్నారని నిఘా లేకపోవడంతో భారీ స్థాయిలో అక్రమాలు జరుగుతున్నాయని రైతుల ఆరోపిస్తున్నారు. కొందరు రైతులు ఉదయం నుండి సాయంత్రం వరకు యూరియా పంపిణీ కేంద్రాల వద్ద ఉన్నప్పటికీ యూరియా బస్తాలు దొరకకపోవడంతో అధిక ధరలకు 310 నుండి 350 రూపాయలు సైతం చెల్లించి కొనుగోలు చేయవలసిన పరిస్థితి నెలకొందని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యూరియా పంపిణీ సందర్భంగా రైతుల నుండి ఆధార్ కార్డ్ పంట పట్టాదారు పాసుబుక్ జిరాక్స్ సమర్పించి యూరియా బస్తాలు కొనుగోలు చేస్తుండగా మరికొందరు రైతులకు తాము సాగు చేస్తున్న వ్యవసాయ భూమికి పట్టాదారు పాసుబుక్కు లేకపోవడం. కౌలుకు వ్యవసాయ భూమి తీసుకుని సాగు తీసుకున్న సందర్భంలో వారికి అవసరమైన వ్యవసాయ పట్టాదారు పాసుబుక్ లేకపోవడంతో అధిక ధరలకు సైతం కొనుగోలు చేసి పంటలను కాపాడుకుంటున్నామని రైతులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా యూరియా పంపిణీ కేంద్రాల వద్ద ఆ కేంద్రానికి ప్రభుత్వం నుండి ఎన్ని యూరియా బస్తాలు వచ్చాయి అవి ఎందరికి రైతులకు అందించారు అని సమగ్ర విచారణ జరిపి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు రైతు సంఘాలు నేతలు డిమాండ్ చేస్తున్నారు.




## శభాష్ పోలీస్...

- సీఐ సర్వయ్య ఆధ్వర్యంలో ప్రమాద భరితంగా ఉన్న చెట్ల కొమ్మలు, ముళ్ళపొదలు తొలగింపు
- పోలీసులను అభినందిస్తున్న ప్రయాణికులు



**కేసముద్రం,సెప్టెంబర్ 16:** పోలీసులు తమ విధి నిర్వహణలో భాగంగా నిరంతరం ప్రజలకు రక్షణ కల్పించడంతో పాటు రోడ్డు ప్రమాదాల బారి నుండి ప్రజలు,వాహన దారుల ప్రాణాలు కాపాడేందుకు తీసుకుంటున్న చర్యలను చూసిన ప్రజలు, ప్రయాణికులు పోలీసుల సేవలకు సలాం కొడుతున్నారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు మంగళవారం మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య ఆధ్వర్యంలో కేసముద్రం ఎస్ ఐ మెంతుల నరేష్ తో పాటు పోలీసు సిబ్బంది జెసిబి సహాయంతో కేసముద్రం మండలంలోని తాళ్లపూస పల్లి నుండి కల్వల గ్రామం వరకు ఆర్ అండ్ బి రోడ్డు మూల మలుపుల వద్ద ప్రయాణికులకు ఇబ్బందిగా ఉండి ప్రమాదాలకు కారణమ వుతున్న ముళ్ళ పొదలు, చెట్ల కొమ్మలను తొలగించారు.రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీసులు తీసుకుంటున్న చర్యలను చూసిన ప్రయాణికులు శభాష్ పోలీస్ అన్న ..అని అభినందిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వ్యక్తికి ఒకరోజు జైలు శిక్ష

**తరిగొప్పుల సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య** మద్యం తాగి ద్విచక్ర వాహనం నడిపినందుకు ఓ వ్యక్తికి ఒకరోజు జైలు శిక్ష మరియు 2000 రూపాయల జరిమానా కోర్టు వారు విధించారని ఎస్ఐ శ్రీదేవి తెలిపారు 25/06/2025 రోజున సాయంత్రం బస్టాండ్ చౌరస్తా వద్ద ఎస్ఐ శ్రీదేవి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహిస్తుండగా రూప్లా తండాకు చెందిన భూక్య వీరన్న మద్యం తాగి బైక్ నడుపుతూ పట్టుపడ్డాడు అతనిని మంగళవారం రోజున సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ జిల్లా కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ ఒక రోజు జైలు శిక్ష మరియు 2000 రూపాయల జరిమానా విధించారని ఎస్సై తెలిపారు.

## 19న మండల హైస్కూల్ కిమ్స్ ఎంపిక

### - ఎంఈఓ అనిత దేవి

**మరిపెడ,సెప్టెంబర్ 16,మేజర్ న్యూస్(సూర్య):** ఈనెల 19న 69వ మండల స్థాయి ఎఫ్ జి ఎఫ్ క్రీడలను నిర్వహిస్తున్నట్లు మరిపెడ ఎంఈఓ అనితాదేవి తెలిపారు. 14,17 ఏళ్ల విభాగంలో బాల బాలికలకు వేరువేరుగా కబడ్డీ,ఖో ఖో, వాలీబాల్ క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జోనల్ స్థాయిలో ఎంపిక ఉంటుందన్నారు.క్రీడలకు హాజరయ్యే విద్యార్థులు ఆధార్ కార్డు జిరాక్స్,స్టడీ సర్టిఫికెట్ తీసుకోరావాలన్నారు

## ఓజోన్ పొర పరిరక్షణ అవగాహన కొరకు కరపత్రాల ఆవిష్కరణ

### - ఎంఈఓ కాలేరు యాదగిరి



**కేసముద్రం,సెప్టెంబర్ 16:** అంతర్జాతీయ ఓజోన్ పొర సంరక్షణ దినోత్సవం పురస్కరించుకొని పెనుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఓజోన్ పొర పరిరక్షణ అవగాహన కొరకు ముద్రించిన కరపత్రాలను మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి,జిల్లా ఎన్ జి సీ కో ఆర్డినేటర్ డాక్టర్ వి. గురునాథరావు, ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ కాలేరు యాదగిరి మాట్లాడుతూ.. బాల్యం నుండి విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన పెంచు కోవాలని సూచించారు . ఈ సందర్భంగా గురునాథరావు విద్యార్థులచే ఓజోన్ సంరక్షణ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపా ధ్యాయులు అంజయ్య, వెంకటగిరి ,భాస్కర్, భీముడు,సత్యం,రవి కుమార్, శ్రీనివాసరావు , వీరేందర్, భాగ్యలక్ష్మి, కిషన్, విజయ్ పాల్గొన్నారు.

## మహిళను కాటేసిన పాము..

### - చికిత్స పొందుతూ మృతి



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 16(మేజర్ న్యూస్ సూర్య):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామ శివారులో నివాసం ఉంటున్న లావుడియా కమల (35) అనే మహిళ పాము కాటుకు గురై మృతి చెందింది. ముల్కనూర్ ఎస్ఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. కమల మంగళవారం తెల్లవారుజామున ఇంట్లో నిద్రిస్తుండగా ఆమెను పాము కాటేసింది. వెంటనే ఆమె భర్త రమేష్ స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజు తెలిపారు. మృతురాలికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉండగా, వీరి స్వస్థలం కమలాపూర్ మండలంలోని దేశరాజ పల్లి గ్రామానికి చెందినవారు.

# మతమార్పిడీ కేంద్రాలుగా మారుతున్న క్రైస్తవ మిషనరీ విద్యాలయాలు

**మతమార్పిడీలను ప్రోత్సహిస్తూ, క్రైస్తవ ప్రార్థనలు చేయిస్తూ, చర్చీలకు రమ్మని విద్యార్థులను ప్రలోభపెడుతున్న విద్యాలయాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలి..**

**జనగామ జిల్లా విద్యాశాఖాధికారి, అదనపు కలెక్టర్ కి వినతిపత్రం, పిర్యాదు చేసిన విశ్వహిందూ పరిషత్**

**మన పిల్లల్ని, మన ధర్మాన్ని కాపాడుకోవానికి తల్లిదండ్రులే స్పందించి యాజమాన్యాలని ప్రశ్నించాలి.**

**క్రైస్తవ ప్రార్థనలకు దూరంగా ఉండాలి - మోహనకృష్ణ భార్గవ**



**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 16** చిన్నారుల పసిమనసుల్లో మతమార్పిడీ విష బీజాలు నాటుతున్న క్రైస్తవ మిషనరీ విద్యాలయాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ జనగామ జిల్లా నిర్వాహకులు డాక్టర్ మోహనకృష్ణ భార్గవ, జిల్లా విద్యాశాఖాధికారి మరియు అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ గారిని కోరారు. మంగళవారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో పింకేష్ గారిని కలిసి జనగామా నగరంలోని పలు క్రైస్తవ మిషనరీ స్కూల్లల్లో జరుగుతున్న మతమార్పిడీ ప్రయత్నాల గురించి వివరంగా తెలియజేసారు. పలు పాఠశాలల్లో ఉదయం ప్రార్థనలో జాతీయ గీతం, దేశభక్తి గేయాలతో పాటుగా క్రీస్తు స్తోత్రాలను చదివిస్తున్నారని, అనంతరం అమెన్ అని, ప్రెయిస్ థ లార్డ్, హల్లేలూయా వంటి పదాలు పలికిస్తున్నారని, అంతటితో ఆగకుండా పిల్లలు బైబిల్ చదవాలని, చర్చ్ లకు వెళ్లాలని ప్రలోభాలకు గురిచేస్తున్నారని, హిందూ చిన్నారులు బొట్టు పెట్టుకోకూడదని, దేవాలయాలకు వెళ్లకూడదని బోధిస్తున్నారని తెలియజేసారు. విద్యార్థుల్లో దేశ భక్తి, జాతీయత, సౌభాతృత్వం, సేవాతత్వం బోధించాల్సిన విద్యాలయాలు క్రైస్తవ మతమార్పిడీలకు కేంద్రాలుగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. చిరుప్రాయంలో మతకల్మషాలను నూరిపోయడం వల్ల సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావలసిన నవతరం మత మార్పిడీకి గురై, దేశద్రోహులుగా, సమాజ విచ్ఛిన్నకర శక్తులుగా మారే అవకాశం ఉంటుందని, సమాజ భవిష్యత్తు కాపాడంలో భాగంగా ఇటువంటి విద్యాలయాలపై తక్షణమే ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన పింకేష్ కుమార్ ఇట్టి విషయంపై పరిశీలించి తగిన చర్యలు తప్పకుండా తీసుకుంటామని, పాఠశాలల్లో మత సంబంధ బోధనలు చేయడం నేరమని తెలియజేసారు. వెంటనే పరిశీలనకై సంబంధిత అధికారులకు సైతం ఉత్తర్వులు జారీ చేసారు. అనంతరం కార్యాలయం బయట విశ్వహిందూ పరిషత్ సభ్యులు జాతీయ నినాదాలు చేస్తూ హిందూ చిన్నారులే లక్ష్యంగా ఇటువంటి మతమార్పిడులకు పాల్పడుతున్న విద్యాలయాల విధానాలపై సహించబోమని, క్రైస్తవ ప్రార్థనల్లో కేవలం క్రైస్తవులు మాత్రమే ఉండాలి తప్పా హిందువులను బలవంతం చేయకూడదని హెచ్చరించారు. తల్లిదండ్రులు ఇప్పటికైనా మేల్కోవాలని ఇటువంటి మిషనరీ స్కూల్లకు తమ పిల్లలను దూరంగా ఉంచాలని, క్రైస్తవ ప్రార్థనల్లో మన పిల్లలు పాల్గొనకుండా మతమార్పిడీ వైపు చూడకుండా జాగ్రత్త వహించాలని, క్రైస్తవ బోధనలపై తల్లిదండ్రులే తిరిగి ప్రశ్నించాలని, నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షుడు అంబటి బాలరాజు, కోశాధికారి కుందారపు బైరునాథ్, జిల్లా కార్యదర్శి చిలువేరు హర్షవర్ధన్, హిందు సంఘ నాయకులు ఉల్లెంగుల రాజు, నగర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మధు, రమేష్, సంపత్, రణధీర్, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు..

# విజయ డైరి సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే



**జనగామ టౌన్ సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య** జనగామ పట్టణ కేంద్రంలో విజయ డైరి సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాలు ఉత్పత్తిదారులు, పాడి రైతులు విస్తృతంగా పాల్గొన్నారు. విజయ డైరి ఛైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా



హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, "అసెంబ్లీలో మాట్లాడే మొదటి అవకాశం వచ్చినప్పుడు నేను జనగామ పాల రైతుల కోసం మాత్రమే మాట్లాడాను" అని గుర్తుచేశారు. గత పది సంవత్సరాలుగా నీటి కొరత సమస్యలేమీ లేవని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల పాలనలోనే రైతులకు నీటి కొరత సమస్య ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. రైతుల సమస్యలపై నిరంతరం కృషి చేస్తానని, పాల ఉత్పత్తిదారుల సంక్షేమం కోసం తాను ఎల్లప్పుడూ ముందు ఉంటాను అని ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు.

# ఘనంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు

**బచ్చన్నపేట సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్( సూర్య)** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా కొడవటూరు గ్రామంలో అమర వీరులను స్మరించుకుంటూ ఎర్ర జెండాను సిపిఎం మండల కమిటీ సభ్యులుమిన్నలాపురం ఎల్లయ్యఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ బచ్చన్నపేట మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ నుండి 17వ తేదీ వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల భాగంగా బచ్చన్నపేట మండలం అన్ని గ్రామాలలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్నటువంటి అమరవీరుల స్థూపాలకు నివాళులర్పించడం గ్రామాల్లో జెండాలు ఎగరవేయడం జరిగింది తెలంగాణ లోరైతాంగ సాయుధ పోరాటాన్ని భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం బానిస బ్రతుకులు చాకిరిపోవాలని పోరాడినటువంటి వాళ్ళు కమ్యూనిస్టులు అని అన్నారుతెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొననిబిజెపి ఆర్ఎస్ఎస్ పార్టీలు సాయుధ పోరాటాన్ని వక్రీ కరించేప్రయత్నాలు చేస్తున్నాయని వారి ప్రయత్నాలను తిప్పికొట్టే విధంగా ప్రజలు సమసిద్ధంకావాలని అలాగే 17వ తేదీన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభ జనగామలో జరిగే భారీ బహిరంగ సభకు బచ్చన్నపేట మండల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు బైరగోని బలరాములు, రామగళ్ళ అశోక్, పార్టీ సభ్యులు నడిగట్టు నర్సింలు, మిర్యాపురం నరసయ్య, పాకాల పోచవ్వ, మేక మల్లమ్మ, అంజవ్వ, మల్లంరాములు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణం

**- ఫ్రెషర్స్ డే సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినిలకు సన్మానం**
**- కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సుకన్య**



**దేవరుప్పుల సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులు సత్తా చాటారు. ఎస్ఎస్సి లో కావ్య 507/600, ఇంటర్ బైపిసిలో సింధు ప్రియా 846, ఎంపీసీలో హర్షిని 765 ఉత్తమ ఫలితాలు సాధించారు. మంగళవారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఫ్రెషర్స్ డే సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థినిలను స్పెషల్ ఆఫీసర్ సుకన్య అధ్యాపక బృందం శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ సుకన్య మాట్లాడుతూ విద్యార్థినిలు మెరుగైన ఫలితాలు సాధించడం గర్వకారణమన్నారు. ఈ ఫలితాలను పరిశీలిస్తూ ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివించేందుకు పేరెంట్స్ ముందుకు రావాలన్నారు. పేదరికాన్ని శాశ్వతంగా తొలగించాలంటే విద్య ఒక్కటే మార్గమని అన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటుగా విద్యార్థులు ర్యాంకులు సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో నాణ్యమైన విద్యావిధానం, ఇంగ్లీష్ మీడియంలో బోధన, సన్నబియ్యంతో భోజనం, పౌష్టికాహారం అందించడం విద్యాభివృద్ధి పథకాలను రాష్ట్ర ప్రభుత్వం సమర్థంగా అమలు చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల నమోదు పెరిగిందని తెలిపారు. విద్యార్థినిల ఉత్తమ ఫలితాలు ఉత్తీర్ణత సాధించడానికి కృషి చేసిన అధ్యాపక బృందానికి సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు.



## గౌడ సంఘం సమావేశాలకు 20 కుర్చీలు బహుకరణ



**లింగాలగణపురం సెప్టెంబర్ 16 ( మేజర్ న్యూస్ సూర్య ) :** లింగాలగణపురం మండలం బండ్లగూడెం గ్రామం లో గౌడ సంఘం కులస్తులు సమావేశాలు నిర్వహించుకోవడానికి సరిపడ కుర్చీలు లేక ఇబ్బందులు పడుతుంటే చూడలేక గ్రామానికి చెందిన ప్యాట రాజు ముందుకు వచ్చి గౌడ సంఘనీకి 20 కుర్చీలు బహుకరించిన ప్యాట రాజు వారి కుటుంబానికి గౌడ సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఇక ముందు కూడా ఇలాంటి మంచి కార్యక్రమాలు ఎన్నో చేయాలని గ్రామ ప్రజలు.గౌడ సంఘం సభ్యులు ప్యాట రాజును అభినందించి.శాలువా తో సత్కరించారు.

## నిధుల కొరతతో దసరా ఏర్పాట్లు చేపట్టబోం!

**- ఎంపీడీవోకు వినతి పత్రం అందించిన పంచాయతీ కార్యదర్శులు**



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 16(మేజర్ న్యూస్ సూర్య):** దసరా పండుగ వస్తున్న నేపథ్యంలో గ్రామపంచాయతీలలో నిధుల కొరత వెంటాడుతోంది. దీంతో పండగకు గ్రామాల్లో ఎలాంటి ఏర్పాట్లు చేపట్టబోమని పంచాయతీ కార్యదర్శులు మంగళవారం ఎంపీడీవో వీరేశంకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ గ్రామపంచాయతీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే పారిశుద్ధ్యం, ట్రాక్టర్ నిర్వహణ ఖర్చులు, విద్యుత్ బిల్లులు, కార్మికుల వేతనాలు, రోజువారి ఖర్చులకు డబ్బులు సరిపోవడంలేదని అన్నారు. దీంతో దసరా పండుగ నిర్వహణ, లైటింగ్, ఇతర ఏర్పాట్లు కష్టతరం అవుతుందని వాపోయారు. పంచాయతీ కార్యదర్శులతో పాటు ఎంపీఓ నాగరాజు ఉన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం



**కురవి సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య):** కురవి మండలం బలపాల ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న వేల్పుల జ్యోతి మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు అందుకున్నారు . మంగళ వారం ఈ సందర్భంగా పాఠశాల లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తేలుకుంట్ల సునీత ఆధ్వర్యంలో జ్యోతి ని శాలువా, పూలమాల, మెమెంటోలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు తిరువేంకటాచార్యులు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఉత్తమ సేవలు అందించిన జ్యోతి కి అవార్డు రావడం హర్షనీయం అన్నారు. కార్యక్రమంలో ఏ ఏ పీ సి చైర్మన్ చెరుకుపల్లి పద్మ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ బృందం మమత, వినోద్ కుమార్, రామారావు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం మధుసూదన్ రెడ్డి ప్రసాద్ రావు సీతారాములు షకీరా బేగం ,వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ‘టెట్’ పై ఇన్ సర్వీస్ టీచర్లకు రక్షణ కల్పించాలి

## - విద్యాహక్కు చట్టం సెక్షన్ 23 సవరించాలి
## - టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్



**పాలకుర్తి సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య):** సుప్రీంకోర్టు ఈ నెల 1వ తేదీన ఐదేళ్ల పైబడి సర్వీసు ఉన్న టీచర్లందరూ రెండేళ్లలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష ‘టెట్’ తప్పనిసరిగా ఉత్తీర్ణులు కావాలని, లేదంటే ఉద్యోగాన్ని వదులుకోవాలని ఆదేశిస్తూ ఇచ్చిన తీర్పు నుంచి సీనియర్ ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్ అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం సెక్షన్ 23ను సవరించాలి,అదేవిధంగా టెట్ సిలబస్, అర్హత ప్రమాణాలను శాస్త్రీయంగా ఎన్సిటిఈ సవరించాలి. ఉపాధ్యాయులు అప్డేట్ కావడానికి తాము వ్యతిరేకం కాదు, అయితే 2010 ఆగస్టు 23 కంటే ముందు నియామకమైన టీచర్లకు టెట్ మినహాయింపు ఇచ్చినట్లు రాష్ట్ర ప్రభుత్వం గతంలో ప్రకటించింది. 15 ఏళ్ల తర్వాత హఠాత్తుగా రెండేళ్లలో పరీక్ష పాస్ కావాలంటే సీనియర్ టీచర్లు ఆందోళన చెందుతున్నారని. ఈ కారణంగా ఏర్పడే సంక్షోభాన్ని నివారించడానికి తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్లు దాఖలు చేయాలని ఆయన అన్నారు.ఈ రెండేళ్ల కాలంలో వీలైనంత ఎక్కువసార్లు టెట్ నిర్వహించి అవసరమైన ఉపాధ్యాయులందరూ ఉత్తీర్ణులవుటకు అవకాశం కల్పించాలని ఆయన అన్నారు.

# ప్రతి రైతుకు యూరియా అందే విధంగా చర్యలు తీసుకోవాలి

## - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవల్ టోప్పో

**నర్సింహులపేట,సెప్టెంబర్16 సూర్య మేజర్ న్యూస్ :** ప్రతి రైతుకు యూరియా అందే విధంగా చర్యలు తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవల్ టోప్పో మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ కు మంగళవారం సూచించారు.మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కేంద్రాన్ని ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా యూరియా అమ్మకాలను రిజిస్టర్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని,యూరియా పంపిణీలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని,వచ్చిన రైతులకు నీడ మరియు మంచినీటి వసతులు కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వారి వెంట స్థానిక ఎంపీడీవో రాధిక,డిప్యూటీ తహసిల్దార్ సుధాకర్,వ్యవసాయ శాఖఏఈవోలు పాల్గొన్నారు.



# బమ్మెర ఉన్నత పాఠశాలలో అతిథి భోజనం



**పాలకుర్తి సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య):** పాలకుర్తి మండలంలోని బమ్మెర ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు నరసింహస్వామి కుమారుడికి బెంగళూరులో ఉద్యోగం లభించిన శుభసందర్భాన పాఠశాల విద్యార్థులకు అందరికీ చికెన్ తో అతిథి భోజనం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా పాలకుర్తి ఎంఈఓ పోతుగంటి నర్సయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి లు మాట్లాడుతూ నరసింహా స్వామి కుమారుడు జీవితంలో మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామ్ మోహన్ రావు, వెంకటేశ్వర్లు, యాకుబ్ పాషా, స్వామి, లావణ్య కుమారి, నూర్జహాన్ పాల్గొన్నరు.

# హమాలీల నూతన కమిటీ ఎన్నిక



**నర్సింహులపేట,సెప్టెంబర్16 సూర్య మేజర్ న్యూస్.** హమాలి నూతన కమిటీ ఎన్నిక.మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర దేవస్థాన ఆవరణలో హమాలీల నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావేశానికి సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్,జిల్లా హమాలి సంఘం ప్రధాన కార్యదర్శి కుమ్మరి కుంట్ల నాగన్న,సీఐటీయూ మండల నాయకుడు గునిగంటి మోహన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.మండల కమిటీలో అధ్యక్షుడిగా సూరబోయిన మల్లయ్య,ఉపాధ్యక్షుడిగా సూరబోయిన వీరన్న,ప్రధాన కార్యదర్శిగా రావుల యాకయ్య, సహాయ కార్యదర్శిగా కోడి సంపత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. హమాలీలకు రూ.10 లక్షల ప్రమాద బీమా,50 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ సౌకర్యం,గుర్తింపు కార్డులు,హెల్త్ కార్డులు,అడ్డాల ఏర్పాటు వంటి అంశాలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం నూతన అధ్యక్షుడు మల్లయ్య మాట్లాడుతూ.. హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ తమ సంఘం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రావుల ఉప్పలయ్య, కట్ల రామచంద్రు,తండ యాకయ్య, సుంకరి నాగేష్,రాసమల్ల యాకయ్య,ఎల్లావుల యాకయ్య, రేఖ మల్లయ్య,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నాలుగో తరగతి ఉద్యోగురాలుకు ఘనంగా సన్మానం



**కొడకండ్ల సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య)** కొడకండ్ల మండలంలోని యంపిపిఎస్ స్కూల్లో ఆఫీస్ సభా ఆర్డినేట్ గా విధులు నిర్వహిస్తున్న సరోజనను మండల స్థాయి ఉత్తమ అవార్డు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆమెను సాల్వాతో సన్మానించడం జరిగింది. మునుముందు మరెన్నో అవార్డులు అందుకోవాలని ఆమె తోటి సహ ఉద్యోగులు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొడకండ్ల, దేవరుప్పల,పాలకుర్తి ఫోర్త్ క్లాస్ యూనియన్ అధ్యక్షులు నవీన్, సీతారామ ఆంజనేయులు, అమరేందర్,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



**పెద్దవంగర, సెప్టెంబర్ 16, (సూర్య న్యూస్)** పెద్దవంగర మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోత్ సీతారాం తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించగా పోచారం బద్రు తండాలో ఆమె చిత్రపటానికి స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పూలమాలవేసి, నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ డైరెక్టర్ గోపాల్ నాయక్, నాయకులు,సంకేపల్లి రవీందర్ రెడ్డి, పోచారం గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దెల యాకయ్య, ముత్తినేని శ్రీనివాస్, బండారు వెంకన్న, చిలుసాని మల్లేష్, ఎర్రగొర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కోల యాకన్న తల్లి మల్లమ్మ మృతి

## - ఆమె పార్థివదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్





**నర్సింహులపేట సెప్టెంబర్ 16 సూర్యా మేజర్ న్యూస్.** మండల ప్రెస్ క్లబ్ ప్రధానకార్యదర్శి, జర్నలిస్ట్ కొల యాకన్నగౌడ్ తల్లి కోల మల్లమ్మ జయపురం గ్రామంలో మరణించగా మృతదేహం వద్ద నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే మరియు టియుడబ్ల్యూజే ఐజేయు మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, జర్నలిస్ట్ సోదరులు తదితరులు పాల్గొన్నారు